01-10-25 Samayam_Layout 1 10/1/2025 5:04 AM Page 1

STV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

సంపుటి: 19 | సంచిక: 03 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 1 అక్టోబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



## కరూర్ ఘటన కలచివేసింది

నాపై కోపం ఉంటే చర్య తీసుకోండి
టీవీకే నేత విజయ్ వీడియో సందేశం

.. వివరాలు 3లో



## వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం
కలప, ఫర్నీచర్‌పై 10శాతం సుంకాల విధింపు

.. వివరాలు 4లో




## డీలక్స్ బస్సులో ఫ్రీ టికెట్ కోసం..

బస్సుకు అడ్డంగా పడుకుని మహిళ హల్‌చల్

.. వివరాలు 2లో

# పెట్టుబడులకు అత్యుత్తమ రాష్ట్రం ఏపీ

## పెట్టుబడులను ఆకర్షించడంలో మాకు ట్రాక్ రికార్డు ఉంది



వివిధ రంగాల్లో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు
విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామికవేత్తలు రావాలి
సీఐఐ పార్టనర్షిప్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. గతంలో ఉన్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' స్థానంలో తాము 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అనుసరిస్తూ పరిశ్రమలకు శరవేగంగా అనుమతులు మంజూరు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు.**

**న్యూఢిల్లీ:** భారతదేశంలో పెట్టే పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రంగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పరిశ్రమలకు అనుమతులిస్తామని తెలిపారు. వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తో కలిసి ముఖ్యమంత్రి

మిగతా 2 లో



## దుర్గా ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ :** దుర్గా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారంనాడు ఢిల్లీలోని సీఆర్ పార్క్ వద్దనున్న కాలి బరి ఆలయ దుర్గా పూజా మండపాన్ని సందర్శించారు. అష్టమి సందర్భంగా అమ్మవారిని దర్శించి పూజలు జరిపారు. అనంతరం మరో మండపాన్ని కూడా ఆయన దర్శించారు. ప్రధాని వెంట ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా పాల్గొన్నారు. ఢిల్లీలోని మినీ బెంగాల్‌గా చిత్త రంజన్ పార్క్ ప్రసిద్ధి చెందింది. బెంగాలీ సంప్రదాయ రీతిలో ఇక్కడ ఏటా ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు జరుగుతుంటాయి. భారీ మండపాలు, ఫుడ్ స్టాల్స్, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తుంటారు. నగరంలోని వేలాది మంది ఈ మండపాలను దర్శించి పూజల్లో పాల్గొంటారు. ఈ ఏడాది దుర్గా పూజ సెప్టెంబర్ 28న ప్రారంభమైంది. అక్టోబర్ 2వ తేదీ విజయదశమితో ఈ వేడుకలు ముగుస్తాయి.



## పూర్వోదయ పథకం అమలు చేయండి

### ఆర్థికమంత్రి నిర్మలకు చంద్రబాబు వినతి

**న్యూఢిల్లీ :** పూర్వోదయ పథకం కింద రాష్ట్రానికి నిధులు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. దేశంలోని తూర్పు రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన కేంద్ర ప్రభుత్వం.. బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా

మిగతా 2 లో



## తిలక్ వర్మకు సీఎం అభినందనలు

2

# ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరిం చారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తొమ్మిది రోజులు జరిగే.. బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో మంగళవారం చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ.

మిగతా 2 లో



## హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

ఇంటింటికీ బాకీ కార్డులు పంచుతాం
ఎంత బాకీ ఉన్నారో నిలదీయాలి
సర్కార్‌పై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

3

*కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నామ ని హరీష్ రావు అన్నారు.*

## చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడు



వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు
సూర్యప్రభ,చంద్రప్రభ వాహనాలపై స్వామివారు
డ్రైఫ్రూట్స్‌తో స్నపన తిరుమంజనం

5





## బాకీ కార్డు గురించి మాట్లాడితే ముద్దాయి బీఆర్ఎస్సే!

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మరిచారా
మీరు చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం
బీఆర్ఎస్ బాకీ కార్డులపై మండిపడ్డ పిసిసి చీఫ్

3

## రేపు చుక్కా ముక్కా బంద్



దసరా అయినా రూల్స్ తప్పవన్న జీహెచ్ఎంసీ కమిషనర్

2

01-10-25 Samayam_Layout 1 10/1/2025 5:04 AM Page 2







# డీలక్స్ బస్సులో ఫ్రీ టికెట్ కోసం మహిళ గలాటా

## కండక్టర్ నిరాకరణతో బస్సుకు అడ్డంగా పడుకుని హల్‌చల్

**కొత్తగూడెం, సెప్టెంబర్ 30:** డీలక్స్ బస్సు ఎక్కిన మహిళ తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలంటూ హల్ చల్ చేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటు చేసుకుంది. లక్ష్మీ దేవిపల్లి మండలం శేషగిరినగర్ పంచాయతీకి చెందిన బోయ చిట్టి (36) కొత్త గూడెం బస్టాండ్లో ఖమ్మం వెళ్లే డీలక్స్ బస్సు ఎక్కింది. ఆధార్ కార్డు చూపుతూ తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలని కండక్టర్ ను అడిగింది. అయితే ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనే మహిళలకు ఫ్రీ టికెట్ ఇస్తారని, డీలక్స్ లో ఉచిత ప్రయాణం లేదని కండక్ట ర్ ఆమెకు చెప్పాడు. అయినా వినకుండా తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలని ఆమె కండక్టర్ తో వాదనకు దిగింది. దాంతో కండక్టర్ చిట్టిని చుంచుపల్లి మండలం విద్యానగర్ లో బస్సు నుంచి కిందికి దించాడు. దాంతో తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసినమహిళ బస్సుకు అడ్డుగా పడుకొని హల్ చల్ చేసింది. బస్సు కండక్టర్, తోటి ప్రయాణికులు చెప్పినా వినక పోవడంతో కండక్టర్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు అక్కడికి చేరుకొని మహిళకు నచ్చజెప్పి పంపించారు. మహిళా ప్రయాణికురాలు బస్సుకు అడ్డంగా కూర్చోవడంతో కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

## దసరా అయినా రూల్స్ తప్పవన్న జీహెచ్ఎంసీ కమిషనర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** మద్యం, మాంసం ప్రియులకు జీహెచ్ఎంసీ షాకింగ్ న్యూస్ తెలిపింది. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే ఆ రోజు దసరా కావడంతో తప్పకుండా మాంసం దుకాణాలు తెలుస్తారని అంతా భావించారు. మహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు.మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఓకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో దసరాను ఘనంగా చేసుకుంటారు. అయితే, ప్రభుత్వ నిర్ణయంపై ఏం చేయాలా అనే ఆలోచనలో మద్యం, మాంసం ప్రియులు ఉన్నారు.

# సిమెంట్ లోడుతో గంజాయి సరఫరా

## శివారులో భారీగా గంజాయి పట్టివేత • 6కోట్ల విలువ ఉంటుందని అంచనా



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** మత్తుపదార్థాల నివారణకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా, వాటిని సరఫరా చేసే వారు కొత్త మార్గాలతో వెళుతున్నారు. సిమెంట్ బ్యాగుల మాటున గంజాయిని సరఫరా చస్తూ పట్టుబడ్డారు. దుండగులు ఎక్కడో ఓ చోట అక్రమంగా మాదకద్రవ్యాల రవాణా కొనసాగిస్తూ.. భావితరాల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుంది. ప్రభుత్వం ఎన్ని అవగాహన కార్యక్రమాలు, చర్యలు తీసుకున్న మాదకద్రవ్యాల వ్యాపారం మాత్రం ఆగడం లేదు. ఈ నేపథ్యంలో మత్తు పదార్థాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఈగల్ టీమ్ పోలీసులు ఇతర అధికారుల సహకారంతో కలిసి ముమ్మరంగా తనిఖీలు చేస్తూ.. మాదకద్రవ్యాల రవాణాను చాల వరకు అడ్డుకున్నారని చెప్పవచ్చు. ఈ మేరకు ఈగల్ టీమ్ చేపట్టిన దాడుల్లో భారీ మొత్తంలో మత్తుపదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. తాజాగా మరోసారి నగరంలో భారీగా గంజాయి పట్టిబడింది. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీ మొత్తంలో గంజాయి పట్టుకున్నట్లు రాచకొండ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీగా గంజాయిను పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయిని ఒడిశా నుంచి రాజస్థాన్‌కు తరలిస్తుండగా అబ్దుల్లాపూర్ మెట్టు, కొత్తగూడ వద్ద తనిఖీ చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. దుండగులు అతి తెలివితో.. ఆఅట వ్యానులో సిమెంట్ బ్యాగుల చాటున గంజాయి దాచినట్లు చెప్పారు. తనిఖీల్లో భాగంగా.. డిసిఎంను తనిఖీ చేయగా.. ఆ సిమెంట్ బ్యాగుల మధ్య 1210 కిలోల గంజాయిను గుర్తించినట్లు పేర్కొన్నారు. గంజాయి విలువ సుమారుగా రూ.6 కోట్లుగా ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని, ఆఅటను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ

మొదటి పేజీ తరువాయి

ఈ బతుకమ్మ పండుగ స్త్రీ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ క్రమంలో బతుకమ్మ వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతి, సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారధ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సాంస్కృతిక సారథి ఛైర్‌పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో డ్యాన్స్‌లు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్స్‌ల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం అని పేర్కొన్నారు.







# తిలక్ వర్మకు సీఎం అభినందనలు

## రేవంత్‌రెడ్డికి బ్యాట్ బహూకరించిన క్రికెటర్

## ఒత్తిడిని జయించి బ్యాటింగ్ చేశామని వెల్లడి



**హైదరాబాద్,సెప్టెంబర్ 30:** ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్‌లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ సత్కరించి అభినందించారు. తిలక్ సీఎంకి తన బ్యాట్‌ను బహూకరించాడు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. తిలక్ వర్మ ఈ రోజు లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. అనంతరం తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. జట్టు సభ్యులం అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం కృషి చేశాం అని ఆసియా కప్ 2025 ఫైనల్ హీరో, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ తెలిపాడు. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై మన దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడానని చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్‌లో చాలా ఒత్తిడిలోనే తాను బ్యాటింగ్ చేశానన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అందరం సమష్టిగా కష్టపడ్డాం అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. చివరి నిమిషం వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగిన విషయం తెలిసిందే. ఓటమి తీరాలకు వెళ్తున్న మ్యాచ్‌కు ఒంటరి పోరాటంతో తిలక్ గెలుపు బాటలు వేశాడు. ఆసియా కప్ 2025 ఫైనల్‌లో తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పాడు. 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హైఓల్టేజ్ మ్యాచ్‌లో చెలరేగిన తిలక్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. మనోడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తిలక్ సోమవారం యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడికి ప్రభుత్వ అధికారులు, ఫాన్స్ ఘన స్వాగతం పలికారు. 'చాలా సంతోషంగా ఉంది. ఆసియా కప్ ఇన్నింగ్స్ ఎప్పటికీ గుర్తుంటుంది. అందరం సమష్టిగా కష్టపడ్డాం. నేను చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతో ఆడా. పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు, అయినా పట్టించుకోలేదు. మ్యాచ్ గెలిచి వారికి ధీటుగా బదులివ్వాలని అనుకున్నా. టోర్నీలో ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ ముందుకువెళ్లాం. నా విజయంలో తల్లిదండ్రులు, కోచ్ దే కీలక పాత్ర. నా క్రికెట్ కెరీర్ కోసం చిన్నప్పటినుంచి ఎంతో కృషి చేశారు' అని చెప్పాడు.

# హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం

**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు బాగా ఎండ కాసింది. 2.40 నిమిషాల సమయంలో ఉన్నట్టుండి భారీ వర్షం మొదలైంది. అరగంట పాటు వర్షం దంచికొట్టింది. ఉన్నట్టుండి వర్షం పడ్డంతో జనాలు తీవ్ర ఇబ్బందుపడాల్సి వచ్చింది. మరో నాలుగు రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. అల్పపీడన ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడతాయని వెల్లడించింది. ఏపీలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. ఇక, అల్లూరి, పార్వతీపురం, కాకినాడ, యానాం, ఉభయ గోదావరి జిల్లాలతోపాటు నెల్లూరు, తిరుపతి జిల్లాలలో రానున్న 24 గంటల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నివారణ సంస్థ అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్లకు కీలక సూచనలు చేసింది.

# బాకీ కార్డు గురించి మాట్లాడితే మొదటి ముద్దాయి బీఆర్ఎస్సే!

## బీఆర్ఎస్ బాకీ కార్డులపై మండిపడ్డ పిసిసి చీఫ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన బాకీలకు తమ ప్రభుత్వం ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన మంగళవారం మీడియా సమావేశంలో అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేరిస్తే బాకీ కార్డు అంటారా? అని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యమని బిసి రిజర్వేషన్లతో మరోసారి స్పష్టమైందన్నారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయడం తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. బిఆర్ఎస్-బిజెపి కలిసి సంసారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటై ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయని అన్నారు. బాకీల గురించి మాట్లాడితే మొదటి ముద్దాయి బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అవుతారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ ప్రచారం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పల రాష్ట్రంగా మార్చిన మీకు బకాయి అనే పదం కూడా పలికే అర్హత లేదన్నారు.

# సినిమాల పైరసీ చేస్తే కఠిన చర్యలు తప్పవు

## పైరసీ భూతంపై సినీ పెద్దలకు సివి ఆనంద్ వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** సినీ అభిమానులకు 'ఐబొమ్మ' వెబ్‌సైట్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ ఓటీటీలో రిలీజైన కొత్త సినిమాలను నిమిషాల వ్యవధిలో పైసా ఖర్చు లేకుండా హెచ్‌డీ క్వాలితో అభిమానులకు ఐబొమ్మ అందిస్తోంది. అమెజాన్ ప్రైమ్, జియో హాట్‌స్టార్, నెట్‌ప్లిక్స్, ఆహా వంటి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ సబ్‌స్క్రిప్షన్ తగ్గడానికి కూడా పైరసీ సైట్ ఐబొమ్మనే కారణం. మొన్నటివరకు కేవలం ఓటీటీలో రిలీజ్ అయిన కంటెంట్ మాత్రమే పైరసీ చేసి తమ సైట్‌లో పెడుతూ వచ్చిన ఐబొమ్మ.. కొద్ది రోజుల నుంచి టాలీవుడ్‌లో రిలీజ్ అవుతున్న కొత్త సినిమాల థియేటర్ హెచ్‌డీ ప్రింట్‌ను సైతం పైరసీ చేసి రిలీజ్ చేస్తోంది. కొన్నేళ్లుగా టాలీవుడ్‌ను పట్టిపీడిస్తోన్న పైరసీ సైట్‌కు సీవీ ఆనంద్ వార్నింగ్ ఇచ్చారు. భారీ పైరసీ ముఠాలను హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్



పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను టాలీవుడ్ సినీ పెద్దలకు పోలీసులు వివరించారు. ఈ సమావేశంలో హీరోలు చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, రామ్, నాగచైతన్య.. ప్రముఖ నిర్మాత దిల్ రాజుతో పటు పలువురు దర్శకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పైరసీ ముఠాల పని తీరును పోలీసులు వివరించారు. సినిమాలు థియేటర్ రిలీజ్ రాకముందే హెచ్‌డీ క్వాలిటీ ప్రింట్లు ఎలా బయటకు వస్తున్నాయో తెలుసుకుని అందరూ షాక్ అయ్యారు. హ్యాకర్లకు, పైరసీ ముఠాలకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులే సహకరిస్తున్నారని పోలీసులు స్పష్టం చేశారు. మీటింగ్ సందర్భంగా సీవీ ఆనంద్ పైరసీ ముఠాలకు వార్నింగ్ ఇచ్చారు. త్వరలోనే ఐబొమ్మ నిర్వాహకులను కూడా అరెస్ట్ చేస్తాం అని చెప్పారు. 'ఐబొమ్మ నిర్వాహకులను త్వరలోనే పట్టుకుంటాము. దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి అధునాతన పరికరాలు వాడి పైరసీ ముఠాను పట్టుకున్నాము. ఐబొమ్మ నిర్వాహకులను సైతం పట్టుకుంటాం' అని చెప్పారు. ఐబొమ్మకు చెందిన నలుగురిని ఇప్పటికే అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.

01-10-25 Samayam_Layout 1 10/1/2025 5:04 AM Page 3



# హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

- ఇంటింటికీ బాకీ కార్డులు పంచుతాం
- ఎంత బాకీ ఉన్నారో నిలదీయాలి
- స్థానిక ఎన్నికల్లో నిలదీసి అడుగుతాం
- సర్కార్‌పై మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట, సెప్టెంబర్ 30:** తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్దపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయ కులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీ టీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలన్నారు. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది.. రైతుబంధు ఇప్పుడైతే రూ. 10000 మేము వస్తే రూ. 15000 ఇస్తామన్నారు. పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా? కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఈరోజు వరకు లేదు. అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి రూ. 44 వేల బాకీ పడిండు. రూ. 44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలన్నారు. 100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మొదటి క్యాబినెట్‌లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్‌లైనా ఊసే లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగు తారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు. రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మిటట్టు లేడని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు. 18 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద రూ. 2,500 ఇస్తామన్నారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు. ఎవరైనా అయ్యారా? ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుందని హరీశ్‌రావు తెలిపారు. యూరియా బస్తాలు ఇచ్చే తెలివి లేదు కానీ ఊరుకో మద్యం దుకాణం పెడతాడట. బ్రూవర్సు పెడతాడట. బెల్ట్ షాపులు పెడతారట. మొత్తానికి తాగుబోతుల తెలంగాణ చేస్తా అంటున్నడు రేవంత్ రెడ్డి. తులం బంగారం ఏమైంది రేవంత్ రెడ్డి? కనీసం కల్యాణ లక్ష్మి చెక్కుల పైసలు ఇస్తలేవు. విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు అన్నారు ఒక విద్యార్థి కైనా ఇచ్చారా. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నావ్ కనీసం 5000 ఉద్యోగాలను ఇచ్చేవా రేవంత్ రెడ్డీ అని నిలదీసారు. ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వకపోవడంతో దావఖానాలో సేవలు బంద్ అయ్యాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజలను ఇంత దగా చేస్తుందని, ఇంత మోసం చేస్తుందని ప్రజలకు వివరించాలి అని హరీశ్‌రావు చెప్పారు.

# పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్

- ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి
- డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక కృషి
- నగరంలో ట్రాఫిక్ కష్టాలపైనా ఫోకస్
- నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్ చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలీసింగ్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీసుగా భావించి నేరాల గురించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సజ్జనార్ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. ఇందులో లా అండ్ ఆర్డర్ నిర్వహణతో పాటు ప్రజల సంక్షేమంపై కూడా దృష్టి పెడతామని ఆయన వివరించారు. దీనిలో భాగంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, అలాగే నకిలీ వస్తువులు, కల్తీ ఆహారం వంటి వాటిపై కూడా దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. అలాగే కొన్ని కీలక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇందులో డ్రగ్స్ సమస్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టిందని చెప్పారు. డ్రగ్స్‌కు బానిసలైన యువత, కుటుంబాలు నష్టపోకుండా డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్, స్టాక్ అడ్వైజర్ మోసాలు పెరిగాయని, ముఖ్యంగా పెన్షనర్లు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కష్టపడితేనే డబ్బు వస్తుందని, సులభంగా డబ్బు సంపాదించే పద్ధతులను నమ్మవద్దని కోరారు. మ‌రోవైపు సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను, ఇతర ఆన్‌లైన్ మోసపూరిత యాప్‌లను ప్రచారం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ఎంతోమంది కుటుంబాలు నష్టపోయాయని గుర్తు చేశారు. ఇక నగరంలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, రోడ్డుపై ప్రజల సమయం తగ్గించేందుకు కృషి చేస్తామని చెప్పారు. డ్రంకెన్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని, తాగిన మత్తులో డ్రైవింగ్ చేయడం ఒక రకంగా 'రోడ్ టెర్రరిజం' వంటిదని అభివర్ణించారు. అలాగే ముఖ్యంగా మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇక నగరంలో నేరాలను తగ్గించడంలో, నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటి ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉందని అన్నారు.

# నిరుద్యోగుల కలలు నిజమవుతున్నాయి

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు కన్న కలలు గడచిన పది సంవత్సరాలలో కలలుగానే మిగిలాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరుద్యోగుల కలలను నిజం చేస్తోందని అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్-1 నియామకాల్లో ఎంపికై స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖలో జిల్లా రిజిస్ట్రార్‌లుగా నియమితులైన పలువురు అభ్యర్థులు మంగళవారం సచివాలయంలో మంత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని అభినందించారు. ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలతో ముందుకు వెళుతోందని, ఈ కీలక సమయంలో కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న అభ్యర్థులపై గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో 2011లో గ్రూప్-1కు నోటిఫికేషన్ జారీ చేయగా, 2018లో భర్తీ ప్రక్రియ పూర్తయిందని గుర్తు చేశారు. ఏడాదిన్నరలోనే దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. ఇది చూసి ఓర్వలేని కొంతమంది ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ ఆలోచనలకు ఆకాంక్షలకు అనుగుణంగా నిజాయితీతో నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రభుత్వ పేరు ప్రతిష్ఠలను పెంచాలని కొత్తగానియమితులైన జిల్లా రిజిస్ట్రార్‌లకు మంత్రి సూచించారు.

# డిజిపిగా జితేందర్ పదవీవిరమణ

- ఘనంగా వీడ్కోలు పలికిన పోలీస్ అధికారులు
- తెలంగాణ పోలీసింగ్ అత్యంత నైపుణ్యం కలిగిందని వ్యాఖ్య



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** సాంకేతికతను ఉపయోగించడం, పోలీసులను సమన్వయంగా ఉపయోగించడం ద్వారా తెలంగాణ పోలీసులు అత్యుత్తమంగా పని చేస్తారని పదవీ విరమణ చేసిన డిజిపి జితేంద్ర తెలిపారు. నేషనల్, రాష్ట్ర స్థాయిలలో జరిగిన విపత్తుల నిర్వహణలో ఆయా బృందాల సహకారం ద్వారా ప్రజలను రక్షించడంలో విజయాలు సాధించామని ఆయన గుర్తుచేశారు. అలాగే కొత్త డిప్యూటీ పోలీస్ జనరల్ శివధర్ రెడ్డిని పరిచయం చేస్తూ.. అతని అనుభవం, ఉగ్రవాద, ఇంటెలిజెన్స్, అర్బన్ పోలీసింగ్‌లో నైపుణ్యం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ సర్వీస్‌లో 33 సంవత్సరాల ఉన్నతమైన సేవల తర్వాత రాష్ట్ర డిజిపి జితేంద్ర పదవీ విరమణ చేశారు. వీడ్కోలు కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ సీనియర్ అధికారులు, మాజీ అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మీడియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జితేంద్ర మాట్లాడుతూ.. 'వీడ్కోలు అత్యంత ఉన్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసారు. మార్చింగ్, బ్యాండ్ ప్రదర్శనలు, గుర్రాల బృందం ప్రదర్శన అద్భుతంగా జరిగాయి. ఈ కార్యక్రమం ఘనంగా జరిగేందుకు అకాడమీ డైరెక్టర్, సీనియర్ అధికారులు ఎంతో సహకరించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోలీస్‌లలో తన అనుభవం అద్భుతమైనది అని తెలిపారు. డిజిపి జితేందర్ పదవీ విరమణ చేశారు. డిజిపిగా 14 నెలలపాటు జితేందర్ పనిచేశారు. రాష్ట్ర పోలీసులు డిజిపి జితేందర్ కు ఫేర్ వెల్ పరేడ్ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. జితేందర్ వీడ్కోలు కార్యక్రమానికి కొత్త డిజిపి శివధర్ రెడ్డి హాజరయ్యారు.

# నార్సింగ్‌లో ఎఫ్‌టీఎల్ ఆక్రమించి నిర్మాణాలు

**ఆదిత్య వింటేజ్ నిర్మాణాలను అడ్డుకోని సర్కార్**

**హైడ్రా తీరును తప్పుపట్టిన ఎంపీ రఘునందన్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** నార్సింగ్ పోలీస్ స్టేషన్ ఎదురుగా సర్వీస్ రోడ్డును మింగి ఆదిత్య వింటేజ్ భారీ భవనం నిర్మిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. దీనిపై ఎందుకు దృష్టి పెట్టడం లేదన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... అడ్డగోలుగా ఆదిత్య వింటేజ్ నిర్మాణాలు చేపడుతున్నారని.. సర్వీస్ రోడ్డు లేకుండా నిర్మాణం చేస్తుంటే ఎలా అనుమతి వచ్చిందని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం జరుగుతోందన్నారు. ఎవరి ప్రమేయంతో ఈ నిర్మాణాలు చేస్తున్నారని నిలదీశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నట్లు తెలిపారు. అలాగే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కాపీ పంపుతానని ఎంపీ చెప్పారు. పేదోడి ఇండ్లను అడ్డగోలుగా కూలగొడుతున్నారని... పెద్దలకు ఎలా అనుమతులు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కి చిత్త శుద్ధి ఉంటే ఈ నిర్మాణాన్ని ఆపాలన్నారు. నిర్మాణం ఆపకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. హెచ్‌ఎమ్‌డీఏ అధికారులే కేసులు వేస్తారని.. మళ్లీ వారే అనుమతి ఇస్తారని విమర్శించారు. ఈ నిర్మాణ అనుమతులలో సీఎం రేవంత్ రెడ్డి ఇన్వాల్వ్ అయ్యారా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇన్వాల్వ్ అయ్యారా అని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, హద్దులు తొలగించారని క్రిమినల్ కేసులు నమోదు చేశారని.. ఈ నిర్మాణంలో సూట్ కేసులు అందుకుంటున్న మంత్రులు ఎవరో సీఎం రేవంత్ రెడ్డి విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నీతి వాఖ్యలు చెబుతుంటారు.. అందుకే ఆయనకు చెబుతున్నాను.. మంత్రుల మీద చర్యలు తీసుకోమని ఏఐసీసీకి లేఖ రాయండి' అంటూ హితవుపలికారు. వంద శాతం అవినీతి జరిగిందని.. అక్రమ నిర్మాణం జరిగిందని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# కరూర్ ఘటన కలచివేసింది

**నాపై కోపం ఉంటే చర్య తీసుకోండి ● టివికె నేత విజయ్ వీడియో సందేశం**



**చెన్నై,సెప్టెంబర్ 30:** కరూర్ తొక్కిసలాటపై తమిళగ వెట్రి కజగం (టివికె) పార్టీ అధినేత విజయ్ వీడియో సందేశం విడుదల చేశారు. ఘటన జరిగిన తర్వాత తొలిసారి విజయ్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరూర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. నాపై అమితమైన ప్రేమతో ప్రజలు ర్యాలీకి తరలివచ్చారు. త్వరలోనే కరూర్ వెళ్లి బాధితులను పరామర్శిస్తా. మేము ఎలాంటి తప్పు చేయకున్నా మాపై కేసు పెట్టారు. నిజం త్వరలోనే బయటపడుతుంది. ఏం జరిగిందనేది ప్రజలకు వాస్తవాలు తెలుసు. ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ ఎదుర్కోలేదు. నా హృదయం ఆవేదనతో నిండిపోయింది. సిఎం స్టాలిన్ ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్నారా. స్టాలిన్ కావాలంటే నాపై ప్రతీకారం తీర్చుకోవచ్చు. కానీ, నాపై కోపం.. మా నాయకులపై చూపించవద్దు. కరూర్‌లో ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది. నేను ఎప్పుడూ ఎవరికీ అపకారం తలపెట్టలేదు. మా నాయకులపై కేసులు ఎందుకు పెడుతున్నారు. ర్యాలీ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఊహించని ఘటన జరిగింది. ఇకపై మరింత బలంగా ప్రజల్లోకి వెళ్తాం అని అన్నారు.

# ఎవరిని మోసం చేయడానికీ ఎన్నికలు

**ప్రభుత్వం తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల**



**హనమకొండ, సెప్టెంబర్ 30:** ఎవరిని మోసం చేయడం కోసం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. కోర్టులో చెల్లదని తెలిసికూడా బీసీలకు 42శాతం రిజర్వేషన్ ప్రకటించి.. గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్‌లోని ఆయన నివాసంలో భాజపా శ్రేణులతో ఈటల సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బిహార్, మహారాష్ట్రలో రిజర్వేషన్లపై నమోదైన పలు కేసులను సుప్రీం కోర్టు కొట్టివేసిందన్నారు. ఎవరూ కోర్టుకు వెళ్లొద్దని ముగ్గురు మంత్రులు చెబుతున్నారు. కోర్టుకు వెళ్తే అభ్యంతరం ఏంటని నేను ప్రశ్నిస్తున్నా. ఎన్నికల్లో ఓటు కోసం డబ్బులు ఖర్చుపెట్టొద్దని రాష్ట్ర ఎన్నికల కమిషన్ చెబుతోంది. నల్గొండ జిల్లాలోని గిరిజన తండాల్లో బీసీలు లేకున్నా.. రిజర్వేషన్ ప్రకటించారు. మా పార్టీ తరఫున శాసనసభలో, కౌన్సిల్‌లో పూర్తి మద్దతిచ్చాం. అనుభవం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొంది. మా మీద అనవసరంగా బురద చల్లొద్దని ఈటల అన్నారు.

## సంపాదకీయం



# ఆదివాసీల అస్తిత్వ సమస్య!

రకరకాల పంచాయితీలు.. కులాల కుంపట్లు, మతాల మధ్య చిచ్చులు...వాటి సృష్టికర్తలు రాజకీయ నాయకులు..పాలకులే కావడం గమనించాలి. తమ స్వార్థ రాజకీయం కోసం రాజకీయ నేతలు ఎంతకైనా తెగిస్తారు. పంచాయితీ ఎన్నికల నగరా మోగడం చూశాక..రిజర్వేషన్ల తకరారు తెరపైకి వచ్చింది. బీసిలు లేని చోట బీసి రిజర్వేషన్లు...ఎస్సటీలు లేనిచోట ఎస్సీ రిజర్వేషన్లు...ఎస్టీలు లేనిచోట ఎస్టీ రిజర్వేషన్లు... ఇదంతా కూడా సమాచార లోపంతో చేసినదిగానే భావించాలి. తమవద్ద మచారం సంపూర్ణంగా లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఈ క్రమంలో బీసిల కులగణన సక్రమంగా జరిగిందనడానికి అనుమానిం చాల్సిందే. బీసిల్లో ఉన్నత వర్గాలకుకాకుండా అట్టడుగు వర్గాలు, కులాలకు టిక్కెట్లు ఇచ్చి కాంగ్రెస్, ఇతర పార్టీలు తమ చిత్తశుద్ధిని చాటాలి. రాజకీయంగా అందరికీ అధికారం దక్కేలా చేయాలి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడితే అది భస్మాసుర హస్తంలా తిరగబడుతుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు చేస్తున్న పొరపాట్ల వల్ల ఆయా వర్గాలు లేదా కులాలు ఆందోళనకు దిగడం చూస్తున్నాం. తాజాగా ఎస్టీల ఆందోళన ఈ కోవలోకే వస్తుంది. తమ హక్కులకు భంగం వాటిల్లిందని, తమ ఉనికకే ప్రమాదం ఏర్పడిం దని ఇప్పుడు ఎస్టీలు ఆందోళనకు దిగారు. భయాల నేపథ్యంలో ఆదివాసీ తెగలలోని ఉద్యోగులు, నిరుద్యో గులు, విద్యార్థులు, ప్రజానీకం, ఆదివాసీ సంఘాలతో పాటు, అన్ని పార్టీల ఆదివాసీ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ఆయా జిల్లాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఇది చూడడానికి స్వల్పంగానే కనిపించినా..అగ్గిరవ్వలాగా ఎక్కడో ఒకచోట తగులబెట్టగలదు. ఎందుకంటే ఆత్మగౌరవానికి దెబ్బతగిలితే దాని పరిణామం తీవ్రంగా ఉంటుంది. డిసెంబర్ 9న ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లమల ఏజెన్సీ ప్రాంతాలలోని గూడేల నుంచి తొమ్మిది ఆదివాసీ తెగలు 'చలో రాజ్‌భవన్' నిర్వహిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని యోచన చేస్తున్నాయి. లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించాలన్నది వారి ప్రధాన డిమాండ్ తమ హక్కులను వారు కాలరాస్తున్నారని, తమ అవకాశాలను కొల్లగొడుతున్నారని వారు ఆందోళనలు చేస్తున్నారు. 1976లో నాటి ఉమ్మడి ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయ లబ్ది కోసం సంచారజాతి కులానికి చెందిన లంబాడా లను ఎస్టీ జాబితాలో చేర్చింది. దీంతో గత యాభై ఏళుగా ఆదివాసులు అన్ని రంగాలలోనూ తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నది వారి ఆందోళనకు కారణంగా ఉంది. ఆ కాలంలో పెద్దగా చదువుకోని, చట్టాలపట్ల అవగాహన లేని ఆదివాసీ రాజకీయ ప్రతినిధుల కారణంగా, ఆర్టికల్ 342 ప్రకారం పార్లమెంటరీ పక్రియలేమీ నిర్వహించకుండా, ఏకపక్షంగా లంబాడా, ఇంకా దానితో సారూప్యత కలిగిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అప్పటి నుంచీ నాటి హైదరాబాద్ స్టేట్‌లోని 9 ఆదివాసీ తెగలకు చెందాల్సిన 4శాతం రిజర్వేషన్లను గత యాభై ఏళ్ళుగా లంబాడా సామాజిక వర్గాలు యథేచ్ఛగా కొల్లగొడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఆదివాసులకు న్యాయంగా దక్కాల్సిన భూమి, విద్యా, ఉద్యోగ అవకాశాలను దోచుకోవ డంతో పాటు, అక్రమ రిజర్వేషన్లు గంపగుత్తగా అనుభవించి ఆర్థికంగా, రాజకీయంగా లంబాడాలు బలపడు తున్నారని వీరు ఆందోళనలు చేపట్టారు. గతంలో అనేకమార్లు ఈ ఆందోళనలు సాగాయి. కానీ ఈసారి అవి కొత్త రూపంలో ముందుకు వస్తున్నాయి. ఈనాటి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత వర్గాలకు చెందిన కులాలకు దీటుగా వారు అన్ని డిపార్టుమెంటుల్లోనూ, విశ్వవిద్యాల యాలలోనూ, రాజకీయ పార్టీలలోను తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత యాభై ఏళుగా అక్రమంగా ఇతర రాష్ట్రాలనుంచి వలస వచ్చిన లంబాడా సామాజిక వర్గాలు తమకు ఉన్న ఓటు బ్యాంకుతో అన్ని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తూ ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్రం లోని తొమ్మిది తెగలకు చెందిన ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ సంఘాలు 2017 డిసెంబర్ 9,న లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి తమ నిరసన తెలియచేశాయి. యావత్ తెలంగాణ సమాజం మద్దతు పొందాయి. తర్వాత కూడా ఆదివాసీ సంఘాలు ప్రజాసామ్యయుతంగా పలు పోరాటాలు చేస్తూ వచ్చాయి. 2018లో చలో ఢిల్లీ పేరుతో ఆదివాసీ ప్రతినిధి బృందం ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. భారత రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. 2019లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాంలీలా మైదానంలో దాదాపు 9 తెగల ఆదివాసీ ప్రజానీకం లక్ష మందితో నిర్వహించింది. నాటి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు ఆధ్వర్యంలో ఈ తొమ్మిది తెగల ప్రతినిధులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశారు. సుగాలీ, లంబాడా, బంజరాలను భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342(2) ప్రకారం కలపలేదని అన్ని ఆధారాలను సమర్పించారు. దీని తరువాత కూడా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖామాత్యులు, గిరిజన సంక్షేమ, న్యాయశాఖ మంత్రులకు నివేదికలు అందజేశారు. అయినా నేటికీ న్యాయం జరగలేదన్నదే వారి ఆరోపణ. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. లంబాడాల ఆచార వ్యవహారాలు భిన్నంగా ఉంటాయి. వారు కేవలం మైదానప్రాంతాలకు చెందిన వారు మాత్రమే. ఈ క్రమంలో క్రమంగా లంబాడాలు ఆదివాసీ ప్రాంతాల్లో కూడా పాదం మోపుతూ వచ్చారు. ఆదివాసులకు చెందాల్సిన ఏజన్సీ భూములను ఆక్రమించారని తుడుందెబ్బ లాంటి సంస్థ ఆరోపిస్తూ వచ్చింది. ఆదివాసీ సమాజ ఆరాధ్య దైవాలైన ప్రకృతి వనదేవతలు, ఆదివాసీ ఆడబిడ్డలైన సమ్మక్క –సారలమ్మ జాతరలు అసలుసిసలు ఆదవాసీల జీవితంలో పెనవేసు కున్నాయి. తమ ఆచార వ్యవహారాలు, అడవులతో అనుబంధం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదని అంటున్నారు. ఇవన్నీ కాదనిమైదాన ప్రాంతానికి చెందిన లంబాడా తెగను ఎస్టీలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధంగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు ఆలోచనచేయాలి. రాజకీయనేతలు ఆలోచించాలి. సమస్యను నాన్చకుండా, ఎందుకు ఈ విపరణామం వచ్చిందో గుర్తించాలి.

# చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు


- తాజాగా రూ.1420 పెరుగుదల
- లక్షా 61వేలకు చేరిన కిలో వెండి



**హైదరాబాద్,సెప్టెంబర్ 30:** 2025 దసరా, దీపావళి పండుగల వేళ బంగారం కొనుగోలుదారులకు వరుస షాక్‌లు తలుగుతున్నాయి. పండుగ వేళ పసిడి ధరలు భారీగా పరుగులు పెడుతున్నాయి. మొన్నటి వరకు వందల్లో పెరిగిన గోల్డ్ రేట్స్.. ఇప్పుడు వేలల్లో పెరుగుతోంది. వరుసగా రెండో రోజు వెయ్యిగా పైగా పెరిగింది. నిన్న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.1410 పెరగగా.. ఈరోజు రూ.1420 పెరిగింది. అలానే 22 క్యారెట్లపై రూ.1300, రూ.1300 పెరిగింది. దీంతో పసిడి ధర ఆల్‌టైమ్ రికార్డులను నమోదు చేస్తోంది. బులియన్ మార్కెట్‌లో మంగళవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,08,450గా.. 24 క్యారెట్ల ధర రూ.1,18,310గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో ఇవే ధరలు కొనాగుతున్నాయి. తులం 50 వేలు ఉన్నప్పుడు ఎక్కువ ధర అనుకున్నారు. ఇప్పుడు ఏకంగా లక్ష 20 వేలకు చేరువైంది. ఇంకొన్నిరోజులు గడిస్తే సామాన్య జనాలు బంగారం గురించి మర్చిపోవాలేమో అని అనిపిస్తోంది. బంగారం పెరుగుల ఇలానే ఉంటుందని ఇటీవల నిపుణులు చెప్పారు. మరికొన్ని నెలల్లో రెండు లక్షల రూపాయలకు వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదు. బంగారంతో పాటు వెండి ధర కూడా భారీ స్థాయిలో పెరుగుతోంది. ముఖ్యంగా ఈ 10 రో ఓజుల్లో ఏకంగా 16 వేలు పెరిగింది. ఈ రెండు రోజుల్లో వరుసగా వెయ్యి పెరిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.1,51,000గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ఒక లక్ష 61 వేలుగా నమోదైంది. ధంతేరాస్, దీపావళి సీజన్‌లో బంగారం కొనుగోళ్లు ఎక్కువగా ఉంటాయి. పండుగ సీజన్‌లో బంగారం, వెండి ధరలు ఇంతలా పెరిగిపోతుండటం సామాన్యులను కలవరపరుస్తోంది. ప్రపంచంలో ఆర్థిక పరిస్థితులు, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య యుద్ధాలు, రూపాయి విలువ, ఫెడ్ వడ్డీ రేట్లు, సెంట్రల్ బ్యాంకు బంగారం రిజర్వులు.. పలు కారణాల వల్ల గోల్డ్ అండ్ సిల్వర్ రేట్స్ ప్రభావితం అవుతాయన్న విషయం తెలిసిందే.

# వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

- కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం
- కలప, ఫర్నీచర్‌పై 10శాతం సుంకాల విధింపు




**వాషింగ్టన్, సెప్టెంబర్ 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు. ఇటీవల చెప్పినట్టుగానే.. కలప, ఫర్నిచర్‌పై సుంకాల మోత మోగించారు. కలపపై 10 శాతం.. కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలను విధించారు. ఈ సుంకాలు అక్టోబర్ 14 నుంచి అమల్లోకి రానున్నాయి. అమెరికా జాతీయ భద్రత, దేశీయ తయారీని పెంచడంలో భాగంగా ట్రంప్ టారిఫ్‌లను వరుసగా పెంచుతున్నారు. కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్, భారీ ట్రక్కులపై భారీ సుంకాలు విధిస్తానంటూ ఇటీవల డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కలప, కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై సుంకాలు విధించారు. అమెరికాలో ఫర్నిచర్ తయారు చేయకపోతే.. భారీ స్థాయిలో సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. చైనాతో సహా ఇతర దేశాల దిగుమతుల కారణంగా.. ఫర్నిచర్ వ్యాపారానికి కేంద్ర స్థానంగా ఉండే నార్త్ కరోలినా దాని ప్రభావాన్ని కోల్పోయిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవలి నెలల్లో అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్న కొన్ని దేశాలు తాజా సుంకాల నుంచి బయటపడనున్నాయి. జాతీయ భద్రతా ముప్పును ఎదుర్కోవడానికి సుంకాలు విధించడానికి అనుమతించే సెక్షన్ 232 ప్రకారం.. సుంకాలను డొనాల్డ్ ట్రంప్ వర్తింపజేస్తున్నారు. ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్, రాగి సహా ఇతర దిగుమతులపై రంగాల వారీ సుంకాలను వర్తింపజేయడానికి అనేక సారూప్య దర్యాప్తులను ప్రారంభించింది. సిమాలపై కూడా ట్రంప్ భారీగా సుంకాలు ప్రకటించారు. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై ఏకంగా 100 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తానని ఆయన ప్రకటించారు.

# జూబ్లీహిల్స్ ఓటర్ల జాబితా విడుదల

## మొత్తం ఓటర్లు 3 లక్షల 99 వేలు ఉన్నట్లు వెల్లడి



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ కసరత్తు పూర్తి చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తుది ఓటర్ల జాబితా విడుదల చేసింది. జాబితాను అధికారి సుదర్శన్ రెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో మొత్తం ఓటర్లు 3 లక్షల 99 వేలు ఉన్నట్లు తెలిపారు. జూలై 1న అర్హత తేదీగా తీసుకుని ఓటర్ల జాబితా సవరణ చేసినట్లు పేర్కొన్నారు. సవరణ అనంతరం జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు, 6,106 మంది యువ ఓటర్లు, 2,613 మంది వృద్ధులు , 1,891 మంది దివ్యాంగులు ఉన్నట్లు స్పష్టం చేశారు. కాగా, 139 కేంద్రాల్లో 409 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈసీ కీలక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు పూర్తి చేసింది. జూబ్లీహిల్స్‌కు జరుగుతోంది ఉపఎన్నిక అయినా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ ఎన్నికపై ఆసక్తి నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నగరంలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఆశించినన్ని సీట్లు దక్కకపోవడంతో.. ఈ ఉపఎన్నికతో నగరంలో తన ఉనికి చాటుకోవాలని చూస్తోంది. మరోపక్క బీఆర్ఎస్ పార్టీ ఉన్న సీటును కాపాడుకోవాడానికి వ్యూహాలు రచిస్తోంది. అయితే.. తుది జాబితా విడుదల కావడంతో త్వరలోనే ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది.



# బీహార్ తుది ఓటరు జాబితా విడుదల

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను పూర్తి చేసిన కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా తుది జాబితాను విడుదల చేసింది. ముసాయిదా జాబితాకు సంబంధించి వచ్చిన అన్ని ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని దీనిని ప్రకటించినట్లు పేర్కొంది. దీంతో మరికొన్ని రోజుల్లోనే బిహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం కనిపిస్తోంది. బిహార్‌లో 22 ఏళ్ల తర్వాత నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం అనేక వివాదాలకు నెలవుగా మారింది. చివరకు పూర్తి చేసిన ఎన్నికల సంఘం.. ఇందుకు సంబంధించిన ముసాయిదా జాబితాను నెల క్రితం ప్రకటించింది. అభ్యంతరాలు వెల్లడించేందుకు గడువు ముగియడంతో తాజాగా తుది జాబితా విడుదల చేసినట్లు ప్రకటించింది. ఓటర్లు తమ వివరాలను సంబంధిత లింక్ ద్వారా చెక్ చేసుకోవచ్చని బిహార్ సీఈవో సూచించారు.

# ఇమిగ్రేషన్ నిబంధనల అమలు కట్టుదిట్టం

## ఓపిటి ప్రోగ్రామ్ విద్యార్థులు లక్ష్యంగా దాడులు

**వాషింగ్టన్, సెప్టెంబర్ 30:** ట్రంప్ ప్రభుత్వం మరోసారి ఇమిగ్రేషన్ నిబంధనల అమలును కట్టుదిట్టం చేయాలని నిర్ణయించింది. ఈసారి విదేశీ విద్యార్థులను అమెరికా ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంది. ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రెయినింగ్(ఓపీటీ) ప్రోగ్రామ్ కింద ప్రత్యేకంగా రెండేళ్ల స్టెమ్–ఓపీటీ పొడిగింపులో ఉన్న విదేశీ విద్యార్థుల నివాసాలను ఆకస్మికంగా తనిఖీ చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులు 3.3 లక్షలకు పైగా ఉండగా వీరిలో ఓపీటీలో 97,500 మంది నమోదై ఉన్నారు. ప్రభుత్వ తాజా చర్య భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అమెరికా సిటిజెన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్, ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్(ఐసీఈ)కి చెందిన ఫ్రాడ్ డిటెక్షన్ అండ్ నేషనల్ సెక్యూరిటీ(ఎఫ్‌డీఎన్‌ఎస్) నుంచి అధికారులు విదేశీ విద్యార్థుల నివాసాలు, హాస్టళ్లను అప్రకటితంగా సందర్శిస్తున్నట్లు ఇమిగ్రేషన్ న్యాయవాదులు, విద్యార్థులు వెల్లడించారు. వీసా నిబంధనలను విదార్థులు పాటిస్తున్నదీ లేనిదీ అధికారులు తనిఖీ చేస్తున్నారు. విద్యార్థి చదువుతున్న చదువుకు, ఫామ్ ఎ–983 కింద తీసుకున్న శిక్షణ ప్రణాళికకు పొంతన ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయడంతోపాటు వ్యాలీడ్ ఎఫ్–1 స్టేటస్‌ని నిర్వహిస్తున్నదీ లేనిదీ అధికారులు చూస్తున్నారు. ఈ తనిఖీల సందర్భంగా అధికారులు ధ్రువీకరణ పత్రాలతోపాటు కొన్ని కీలక ప్రశ్నలు సంధిస్తున్నారు. ఉద్యోగ విధులేమిటి, అవి విద్యార్థి డిగ్రీకి ఏ విధంగా సంబంధించినవి, పని గంటలు, జీతం, శిక్షణ లక్ష్యాలు, ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్(ఈఏడీ) నిబంధనలు, హాజరు, విద్యార్హతలు వంటి ప్రశ్నలు విద్యార్థులకు అధికారుల నుంచి ఎదురవుతున్నాయి. విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలపై నిపుణులు అనేక సూచనలు అందచేస్తున్నారు. ఎ–1983 ఫారమ్‌ని విద్యార్థులు అప్‌డేట్‌గా ఉంచుకోవాలి. ఉద్యోగ లేక చిరునామా మార్పులను యూఎస్‌సీఐఎస్‌కి, డిజిగ్నేటెడ్ స్కూల్ అఫీషియల్(డీఎస్‌ఓ)కి ఎప్పటికప్పుడు తెలియచేయాలి. ఐడీ, ఆఫర్ లెటర్లు, పే స్లిప్స్, ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించిన రికార్డులు భద్రంగా ఉంచుకోవాలి. తనిఖీ అధికారి గురించి తెలుసుకుని ప్రశ్నలకు నిజాయితీగా జవాబులివ్వాల్సి ఉంటుంది.

# పెట్టుబడులకు అత్యుత్తమ రాష్ట్రం ఏపీ

చంద్రబాబు హాజరయ్యారు. నవంబర్ 14, 15వ తేదీల్లో విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "విశాఖలో నిర్వహించే 30వ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం. నవంబరు 14, 15వ తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు జరుగుతుంది. పరిశ్రమలకు అనువుగా ఉండేలా లాజిస్టిక్స్ ను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారుల నిర్మాణం చేపడుతున్నాం. సంపద సృష్టికి పెట్టుబడులు రావాలి, సంపద సృష్టిస్తేనే పేదరికాన్ని నిర్మూలించగలం. ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 రూపొందిస్తే.. మేం స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పన చేశాం. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటమే స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం. దీని కోసం 10 సూత్రాలను ఆధారంగా చేసుకుని పని చేస్తున్నాం. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రాడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నాం. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం... పీ4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం. స్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరోస్పేస్ సిటీలను ఏపీలో ఏర్పాటు చేస్తున్నాం" అని సీఎం చెప్పారు. "2026 జనవరి నాటికి ఏపీ రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ పనిచేయటం ప్రారంభిస్తుంది. ఆ తదుపరి రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్ పరికరాలను కూడా ఉత్పత్తి చేసే దశకు చేరుకుంటాం. 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పని చేస్తోంది. పనిచేసే యువత భారత్ కు ఉన్న అతిపెద్ద వనరు. ఇదే దేశాభివృద్ధికి కీలకం. పునరుద్పాదక విద్యుత్ రంగంలో 500 గిగావాట్లను దేశంలో ఉత్పత్తి చేయాలని నిర్దేశిస్తే.. అందులో ఏపీలోనే 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం పెట్టుకున్నాం. ఏపీలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పరిశ్రమలకు అనుమతులిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ సులభతర వాణిజ్య విధానం అమలు చేయటంలో అగ్రస్థానంలో ఉంది. పోటీ ప్రపంచంలో పెట్టుబడులు ఆకర్షిస్తూ ఉండాలి. సంస్కరణలు ఆలస్యంగా ప్రారంభించినా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నాం. ప్రస్తుతం జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా మరింత సులభంగా వాణిజ్యం జరుగుతుంది. కోవిడ్ సమయంలో ప్రపంచానికి వ్యాక్సిన్ అందించగలిగాం. యూపీఐ పేమెంట్ విధానాన్ని సింగపూర్, ఫ్రాన్స్ లాంటి దేశాలకూ పరిచయం చేశాం. ఏపీ సోలార్, పంప్డ్ ఎనర్జీ, పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసేలా ప్రాజెక్టులు చేపట్టాం. ఈ ప్రాజెక్టుల ద్వారా దేశ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా ఏపీని తయారు చేస్తాం. భారత కర్బన ఉద్గారాల రహిత ప్రయాణంలో కీలక భాగస్వామిగా ఏపీ ఉంటుంది" అని ముఖ్యమంత్రి వివరించారు. "తీర ప్రాంతంలో ప్రపంచ ప్రమాణాలతో పోర్టులు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ కారిడార్ల నిర్మాణం చేస్తున్నాం. అడ్వాన్స్డ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహిస్తాం, రైతులకు లబ్ధి కలిగేలా బిగ్ టెక్ కంపెనీలకు ఏపీ కీలక స్థానంగా మారుతోంది. సెమీకండక్టర్లు, ఇతర ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులతో గ్లోబల్ టెక్ పవర్ హౌస్ గా భారత్ మారుతుంది. సహజ పర్యాటక ప్రాంతాలు ఏపీకి ఉన్న అతిపెద్ద వనరు, విద్య, వైద్య రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. అమెరికా తర్వాత ఇదే రెండో అతిపెద్ద కేంద్రం అవుతుంది. ఏపీలో మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఏపీని సందర్శించిన తర్వాతే ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిస్తున్నాను. పెట్టుబడులను ఆకర్షించటంలో మాకు ట్రాక్ రికార్డు ఉంది. ఐటీ రంగంతో హైదరాబాద్ ను అభివృద్ధి చేసి అత్యుత్తమ నివాస నగరంగా మార్చాం. ప్రస్తుతం అమరావతి నగరాన్ని గ్రీన్ సిటీగా నిర్మాణం చేస్తున్నాం. అమరావతి సమీపంలో ప్రస్తుతం రోజుకు 7 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. కృష్ణా, గోదావరి నదులను అనుసంధానించాం. ఈ ఏడాది ఈ రెండు నదుల నుంచి 5 వేల టీఎంసీల నీరు సముద్రంలో కలిసింది. ప్రపంచంలోని అత్యధిక తలసరి ఆదాయం కలిగిన వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ నుంచే ఉన్నారు. సుస్థిరమైన ప్రభుత్వాలు.. సుస్థిరమైన విధానాలు దేశంలో, రాష్ట్రంలో ఉన్నాయి" అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ సహా వివిధ దేశాల రాయబారులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు.




## పూర్వోదయ పథకం అమలు చేయండి

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రాలతో పాటు ఆంధప్రదేశ్‌ను ఎంపిక చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్ ఉన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. పూర్వోదయ పథకం నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు సీఎం చంద్రబాబు వివరించారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఇవ్వాల్సిన నిధులపై చర్చించారు. దీంతో పాటు రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను మరింతగా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

## సూపర్ సిక్స్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### చేసిన పనులు చెప్పకుంటేనే తెలిసేది
### పార్టీ నేతలతో బాబు టెలికాన్ఫరెన్స్

అమరావతి,సెప్టెంబర్30(ఆ÷-ఎన్ఎ): ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నేతలకు ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రాచుర్యం దక్కేలా చేయాలన్నారు. పథకాలను ఎవరికి వారు తమ సొంతం చేసుకుని ప్రజల్లోకి వెళ్లాలన్నారు. అప్పుడే చేసిన పనులు ప్రజలకు తెలుస్తాయని అన్నారు. మంగళవారం సీఎం వారితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. చేసిన పనులు చెబితేనే ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం పెరుగుతుందన్నారు. ప్రజలతో మమేకమే కాదు.. మంచి పేరు తెచ్చుకోవాలి. పార్టీకి ప్రజాప్రతినిధులు, నేతలే ప్రతినిధులు. వ్యవహారశైలితో పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. గత ప్రభుత్వం ట్రూఅప్ పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది. కూటమి ప్రభుత్వం ట్రూడౌన్ పేరుతో తగ్గించింది. సోలార్, విండ్ సంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టిపెట్టాం. సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు ఉన్న తేడాను ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు తెలపాలి. ప్రజలు మనవైపు ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కూటమిగా ఉన్నాం.. అద్భుత విజయాన్ని కట్టబెట్టారు. అంతకుమించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలని చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. వచ్చే ఎన్నికల్లో ఇంతకు మించి అన్నట్లుగా విజయం సాధించాలన్నారు. అందుకు కూటమి పార్టీలన్నీ తమ పరిధిలో బలపడాలన్నారు. ఎవరికి వారు కలుపుకుని పోవాలన్నారు. ప్రజల్లో విశ్వాసం కలిగించాలని కూడా సూచించారు. గత ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది.. కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తోందన్నారు సీఎం చంద్రబాబు. పీక్ లోడ్ లో కరెంట్ కొనుగోలు చేయకుండా.. స్వాపింగ్ విధానాన్ని అనుసరించాం.. దీంతో తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. సోలార్, విండ్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై ఫోకస్ పెట్టాం. సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలి.. జనాభాలో 13 శాతం మందికి పెన్షన్ల ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నాం.. అతి పెద్దదైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కూడా పెన్షన్ల నిమిత్తం కేవలం రూ.5,,500 కోట్లు మాత్రమే ఇస్తున్నారని చంద్రబాబు తెలిపారు.. ఏపీలోని కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా నిధుల్ని పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తోంది. ఆటోడ్రైవర్ల సేవలో పథకం కింద ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేలు ఇస్తున్నాం.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.. ఇక, జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

# ఏపీకి రండి.. పెట్టుబడులు పెట్టండి

మొదటి పేజీ తరువాయి

పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు,ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను అక్కడి పారిశ్రామికవేత్తలకు వివరిస్తున్నారు. మంగళవారం ఉదయం సియోల్ లో కియా కార్ల పరిశ్రమ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన మంత్రులు, ఇండియన్ ఎంబసీ, ఏపీ అధికారులకు కంపెనీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కియా సంస్థ స్ట్రాటజిక్ బిజినెస్ ప్లానింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్,గ్లోబల్ ఆపరేషన్స్ డివిజన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఇప్పటికే అనంతపురంలో కియా యూనిట్ నుంచి కార్ల ఉత్పత్తిలో ముందంజలో ఉంది. గ్లోబల్ మార్కెట్లో కియా కార్ల అమ్మకాలు, కియా యూనిట్ల విస్తరణపై చర్చ మంత్రులు, కంపెనీ ప్రతినిధుల మధ్య చర్చ జరిగింది. ఏపీలో కియా యూనిట్ కు ప్రభుత్వం అందిస్తున్న సహకారం,ప్లాంట్ విస్తరణ వంటి అంశాలపై చర్చించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడిదారులకు కల్పిస్తున్న అవకాశాలను కియా ప్రతినిధులకు మంత్రులు వివరించారు. విశాఖలో నవంబర్ లో జరిగే




పెట్టుబడిదారులకు హాజరుకావాలని ఆహ్వానించారు. మధ్యాహ్నం సియోల్ లో లొట్టే సంస్థ ప్రతినిధులతో మంత్రులు భేటీ అయ్యారు. లొట్టే కార్పొరేషన్ కార్పొరేట్ డెవలప్ మెంట్ టీమ్ హెడ్, మేనేజర్,గ్లోబల్ స్ట్రాటజీ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ తో పాటు ఇతర ప్రతినిధులతో మంత్రులు, అధికారులు సమావేశమయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ఫుడ్, కెమికల్స్, ఫార్మా రంగాలలో పెట్టుబడులు పెట్టిన లొట్టే గ్రూప్ ను ఏపీకి ఆహ్వానించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే వారికోసం ఎలాంటి ఆలస్యం లేకుండా సింగిల్ విండో విధానంలో అనుమతులు, ప్రత్యేకంగా అధికారుల కమిటీతో వందరోజుల్లో పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకున్న విధానాన్ని లొట్టే కార్పొరేషన్ ప్రతినిధులకు వివరించారు. సుస్థిరమైన నాయకత్వంలో పెట్టుబడులు పెట్టేందుకు రావాలని, విశాఖ భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని ఆహ్వానించారు. సియోల్ పర్యటనలో మంత్రులతో పాటు దక్షిణ కొరియాలోని ఇండియన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్నిషి కాంత్ సింగ్, ఫస్ట్ సెక్రటరీ సంజనా ఆర్యతో పాటు పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణ బాబు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ గోయల్, ఏపీఈడీబీ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు




**న్యూఢిల్లీ :** రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఏపీ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్‌పోర్టులు, పోర్టులతో అనుసంధానంపై వివరించారు. వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండోతో అన్నీ అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్‌బస్‌కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. మంగళవారం ఎయిర్ బస్ సంస్థ బోర్డు సమావేశానికి హాజరయ్యారు. మేకిన్ ఇండియా కార్యాచరణలో భాగంగా ఎయిర్ బస్ సంస్థ తొలిసారిగా తన బోర్డు సమావేశాన్ని ఢిల్లీలో నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి హాజరైన నారా లోకేశ్ ఏపీకి రావాలంటూ ఎయిర్ బస్ ప్రతినిధులను ఆహ్వానించారు. ఏపీలో ప్రపంచస్థాయి ఏరోస్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు లోకేశ్ ఈ సందర్భంగా ప్రతిపాదన చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు అనువైన భూమి ఉందని వివరించారు. రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్‌పోర్టులు, పోర్టులతో అనుసంధానంపై వివరించారు. వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండోతో అన్నీ అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్‌బస్‌కు గ్లోబల్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడు



**తిరుమల :** తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు తుదిదశకు చేరుకున్నాయి. ఉదయం సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీమలయప్పస్వామి రాత్రి చందప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండటం విశేషం. చందప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. వాహన సేవకు ముందు కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్‌సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు వాహన సేవలో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 7గంటలకు రథోత్సవం, రాత్రి 8గంటలకు అశ్వవాహన సేవ అశ్వవాహన సేవతో స్వామి వారికి వాహన సేవలు ముగియనున్నాయి. గురువారం పుష్కరిణిలో చక్రత్తాళ్వారుకు స్నపన తిరుమంజనం, రాత్రికి ధ్వజావహరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీవారి ఆలయంలో పవిత్రాలు, డ్రై ఫ్రూట్లు, రోజామాలల అలంకారంతో స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. నీలి పవిత్రాలు, లవంగాలు, వట్టివేరు, తులసి, డ్రైఫ్రూట్లు, రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్లు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. వేదపండితులు చతుర్వేదపారాయణం ఆలపించారు. బ్రహ్మోత్సవాల సమయంలో వాహనసేవల్లో తిరువీధుల్లో ఊరేగి అలసిపోయే స్వామివారు స్నపన తిరుమంజనంతో సేదతీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు.

## చేపలవేటలో అప్రమత్తంగా ఉండాలి

### శ్రీలంక నుంచి విడుదలైన మత్స్యకారులకు అచ్చన్న సూచన



**అమరావతి :** చేపల వేట సమయంలో చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని మత్స్యకారులకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. శ్రీలంక నావికా దళం విడుదల చేసిన ఏపీకి చెందిన నలుగురు మత్స్యకారులు మంగళవారం అమరావతిలో మంత్రి అచ్చెన్నాయుడు కలిశారు. తమ విడుదల కోసం ప్రభుత్వం చేసిన కృషి చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. శ్రీలంక నుంచి ఈ మత్స్యకారులు.. కాకినాడ స్వస్థలం చేరుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చిత్రపటానికి వారు పాలాభిషేకం చేసి.. ఆనందం వ్యక్తం చేశారు. తమ విడుదలకు సహాయ సహకారాలు అందించిన మంత్రి అచ్చెన్నాయుడికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులు.. ఈ ఏడాది ఆగస్టు మాసం ప్రారంభంలో వ్యాపార నిమిత్తం తమిళనాడులోని నాగపట్టణం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు.. శ్రీలంక ప్రాదేశిక సముద్ర జలాల్లోకి ప్రవేశించారు. దీంతో వారిని శ్రీలంక నావిక దళ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఈ అంశాన్ని మత్స్యకారుల కుటుంబ సభ్యులు.. రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నేత సానా సతీష్ ద్వారా వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడి దృష్టికి తీసుకు వెళ్లారు. దీనిని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లారు. సిఎం చంద్రబాబు వెంటనే రంగంలోకి దిగి.. న్యూఢిల్లీలోని ఏపీ రెసిడెన్స్ కమిషనర్ అర్జా శ్రీకాంత్‌కు కీలక ఆదేశాలు జారీ చేశారు. న్యూఢిల్లీలోని శ్రీలంక ఉన్నతాధికారులతో వరుస భేటీలు నిర్వహించి.. వారిని విడుదల చేసేందుకు మార్గాన్ని సుగమం చేశారు. అనంతరం వారు ఇటీవల న్యూఢిల్లీ చేరుకున్నారు. ఆ తర్వాత వారి స్వస్థలం కాకినాడకు చేరుకున్నారు. వారు ఇంటికి చేరుకోవడంతో.. ఆ కుటుంబ సభ్యుల్లో ఆనందం వెల్లువిరిసింది.

01-10-25 Samayam_Layout 1 10/1/2025 5:04 AM Page 6



**సమయం న్యూస్ .హైదరాబాద్. :** రాష్ట్ర హెూం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీ.వీ ఆనంద్ నేడు సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు ను మర్యాద పూర్వకంగా కలిశారు.

# సద్దుల బతుకమ్మ వేడుకలకు ట్యాంక్ బండ్ ముస్తాబు

- 500 మంది కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు

**హైదరాబాద్ సెప్టెంబర్30( సమయం న్యూస్)..**బతుకమ్మ వేడుకల కోసం ట్యాంక్ బండ్ ముస్తాబైంది. సద్దుల బతుకమ్మ కోసం అధికారులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. వేలాది మహిళలు అక్కడకు చేరుకుని బతుకమ్మ సంబరాల్లో పాలుపంచుకోనున్నారు.

ఈ వేడుకలకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరుకానున్నారు. సాయంత్రం ట్యాంక్ బండ్‌పై గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్, హుస్సేన్ సాగర్ లో తేలియాడే బతుకమ్మలు, సెక్రటేరియట్ పై 3డీ మ్యాప్ లేజర్ షో ను నిర్వహించనున్నారు. అమర జ్యోతి స్థూపం నుంచి ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ వరకు 700 బతుకమ్మలతో ర్యాలీ చేయనున్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా చికెన్,మటన్, బీఫ్ షాప్ లు తెరిస్తే చరియాలు తప్పవు

- ముున్సిపల్ కమిషనర్- శ్రీకాంత్



**మద్దూరు మున్సిపాలిటీ(మం)సెప్టెంబర్,30-09(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మున్సిపాలిటీలో అక్టోబర్ .02.2025 నాడు గాంధీ జయంతి సందర్భంగా చికెన్, మటన్ మరియు బీఫ్ షాప్ లను ఎవరు తెరవద్దని వారికి నోటీసులను ఇవ్వడం జరిగింది. తెరిచిన ఎడల తెలంగాణ మున్సిపాలిటీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోబడునని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ఆదేశించడం జరిగింది. మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మున్సిపాలిటీ సిబ్బంది ఉన్నారు.

# రంగశాయిపేటలో రావణవధ కు అన్ని ఏర్పాట్లు పూర్తి .

- దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్,
ప్రధాన కార్యదర్శి దామరకొండ కరుణాకర్



**వరంగల్ సెప్టెంబర్ 30. (సమయం న్యూస్) :** విజయదశమి పండుగ రోజైన అక్టోబర్ రెండవ తేదీ గురువారం రోజున సాయంత్రం రంగశాయిపేట లోని మహంకాళి గుడి ఆవరణలో రావణవద కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ తెలిపారు. మంగళవారం రోజున మహంకాళి గుడి ఆవరణలో రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ ప్రధానకార్యదర్శి దామెరకొండ కరుణాకర్ లు ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 36 ఫీట్ల ఎత్తైన రావణ ప్రతిమను ఏర్పాటు చేయడంతో పాటు వివిధ రకాల బాణసంచాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ రావనవధ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ మురళీధర్ రావు, విశిష్టఅతిథిగా గ్రేటర్ వరంగల్ నగర మేయర్ మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి ప్రభాకర్, గౌరవ అతిథులుగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య, ప్రత్యేక అతిథులుగా 10వ అడిషనల్ సికింద్రాబాద్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ డాక్టర్ కంచ ప్రసాద్, సీనియర్ నాయకులు గోపాల నవీన్ రాజ్, 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, 41 వడివిజన్ కార్పొరేటర్ పోషాల పద్మ స్వామి, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, సీనియర్ పాత్రికేయులు శంకేసి శంకర్రావు లు విచ్చేస్తున్నారని అన్నారు. ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ విజయదశమి పండుగ రోజున సాయంత్రం 6 గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జమ్మిపూజ నిర్వహించి మహంకాళి ప్రాంగణానికి చేరుకుంటామని అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని అన్నారు. కావున రంగసాయిపేట శంభునిపేట ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలందరూ అధిక సంఖ్యలో ఈ రావణ వధ కార్యక్రమానికి విచ్చేసి తిలకించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్ రావు, మండల లక్ష్మయ్య, మదుపోజు రామ్మూర్తి, బివి రామకృష్ణ ప్రసాద్, వలుపదాసు రాజశేఖర్, శంకేశి వెంకటేశ్వర్లు, కంచ రమేష్, పాకాల మనోహర్, బజ్జూరి వీరేశం, బక్కి వంశీ, పస్తం బిక్షపతి, చిమ్మని చంద్రమౌళి, పాకాల రాజేందర్, పూసల కిరణ్, కన్నెబోయిన కుమార్, ఏలుగు అశోక్, అవునూరి కుమార్, అల్లం వీరస్వామి, ఇట్టబోయిన ప్రదీప్, విజయగిరి మాల్యాద్రి, కర్నే రవీందర్, అంబటి రమేష్, మహంకాళి దేవాలయ ప్రతినిధులు పాకాల చక్రపాణి, లింగమూర్తి, పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై ఉక్కుపాదం: సజ్జనార్



హైదరాబాద్ నూతన పోలీసు కమిషనర్గా వీసీ సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్పై ఉక్కుపాదం మోపుతామని అన్నారు.

"దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం హైదరాబాద్. ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య డ్రగ్స్. దీనిపై ఉక్కుపాదం మోపుతాం. డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుని ముందుకెళ్తాం. అవసరమైతే మరింత సిబ్బందిని కేటాయించి చర్యలు తీసుకుంటాం" అని పేర్కొన్నారు.

# అక్టోబర్ 1న ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని పాల్గొననున్నారు

- ప్రత్యేకంగా రూపొందించిన స్మారక తపాలా బిళ్ళ మరియు నాణేన్ని ప్రధాన మంత్రి విడుదల చేయనున్నారు
- శతాబ్ది ఉత్సవాలు ఆర్ఎస్ఎస్ వారసత్వం,
- సాంస్కృతిక సహకారాలు మరియు భారతదేశ ఐక్యతలో పాత్రను హైలైట్ చేస్తాయి



**డిల్లీ సెప్టెంబర్30 ( సమయం న్యూస్). :** ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2025 అక్టోబర్ 1న న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో ఉదయం 10:30 గంటలకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ సందర్భంగా, దేశానికి ఆర్ఎస్ఎస్ చేసిన సేవలను హైలైట్ చేస్తూ ప్రత్యేకంగా రూపొందించిన స్మారక తపాలా బిళ్ళ మరియు నాణేన్ని ప్రధాన మంత్రి విడుదల చేస్తారు మరియు సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

1925లో మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ స్థాపించిన పౌరులలో సాంస్కృతిక అవగాహన, క్రమశిక్షణ, సేవ మరియు సామాజిక బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో స్వచ్ఛంద సేవకుల ఆధారిత సంస్థగా స్థాపించబడింది. అనేది జాతీయ పునర్నిర్మాణం కోసం ప్రజలు పోషించిన ఒక ప్రత్యేకమైన ఉద్యమం. శతాబ్దాల విదేశీ పాలనకు ప్రతిస్పందనగా దీని పెరుగుదలను చూడవచ్చు, దాని నిరంతర పెరుగుదల ధర్మంలో పాతుకుపోయిన భారతదేశ జాతీయ వైభవం యొక్క దృష్టి యొక్క భావోద్వేగ ప్రతిధ్వనికి కారణమని చెప్పవచ్చు. సంఘ్ యొక్క ప్రధాన ప్రాధాన్యత దేశభక్తి మరియు జాతీయ వ్యక్తిత్వ నిర్మాణంపై ఉంది. ఇది మాతృభూమి పట్ల భక్తి, క్రమశిక్షణ, స్వీయ నిగ్రహం, ధైర్యం మరియు వీరత్వాన్ని పెంపొందించడానికి ప్రయత్నిస్తుంది. హాసంఘ్ యొక్క అంతిమ లక్ష్యం భారతదేశం యొక్క "సర్వాంగీన ఉన్నతి" (సర్వవ్యాప్త అభివృద్ధి), దీనికి ప్రతి స్వయంసేవకుడు తనను తాను అంకితం చేసుకుంటాడు. గత శతాబ్దంలో, విద్య, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం మరియు విపత్తు ఉపశమనంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. వరదలు, భూకంపాలు మరియు తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో స్వచ్ఛంద సేవకులు ఉపశమనం మరియు పునరావాస ప్రయత్నాలలో చురుకుగా పాల్గొన్నారు. అదనంగా, యొక్క వివిధ అనుబంధ సంస్థలు యువత, మహిళలు మరియు రైతులను శక్తివంతం చేయడంలో, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంలో మరియు స్థానిక సమాజాలను బలోపేతం చేయడంలో దోహదపడ్డాయి.

శతాబ్ది ఉత్సవాలు యొక్క చారిత్రక విజయాలను గౌరవించడమే కాకుండా, భారతదేశ సాంస్కృతిక ప్రయాణానికి మరియు దాని జాతీయ ఐక్యత సందేశానికి దాని శాశ్వత సహకారాన్ని కూడా హైలైట్ చేస్తారు.

# జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజక వర్గంలో తుది ఓటర్ల జాబితా విడుదల.

- హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి
- జి హెచ్ ఎం సి కమీషనర్ ఆర్ వి కర్ణన్.



**హైదరాబాద్ సెప్టెంబర్30( సమయం న్యూస్).:** జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజక వర్గంలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే మరణం పొందడం తో ఖాళీ ఏర్పడింది. ఈ నేపథ్యంలో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముందుగా ఓటరు జాబితా ను. జిల్లా ఎన్నికల అధికారి హైదరాబాద్, జి హెచ్ ఎం సి కమిషనర్ కర్ణన్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జి హెచ్ ఎం సి లో ఓటరు తుది జాబితాను ప్రకటించారు. ఈ నేపథ్యంలో జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజక వర్గం లో. మొత్తం 3,98,982 ఓటర్లు కలరు అందులో పురుష ఓటర్లు 2,07,367 కాగా మహిళా ఓటర్లు1,91,590 మంది కలరు25 మంది మిగిలిన వారున్నారు. 18 మంది సర్వీస్ ఓటర్లు యన్ ఆర్ ఐ 05 మంది పి . డబ్లూ డి ఓటర్లు1891 లో పురుష ఓటర్లు1106 కాగా 785 మహిళా ఓటర్లు ఉన్నారు 80 సంవత్సరాల వయస్సు పై బడిన వారు6052 మంది లో పురుషులు3280, మహిళలు2772 మంది కాగా వీరందరూ తమ ఓటు హక్కును వినియోగించడానికి130 లోకేషన్ల లో 407 పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేశారు. ఒక్కొక్క పోలింగ్ స్టేషన్ లో యావరేజ్ గా 980 ఓటర్లు ఓటు హక్కు కోసం ఏర్పాటు చేశారు. ఈ పి రేషియో 1000 మందికి 824 కాగా జెండర్ రేషియో 924 మంది ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ వివరించారు..ఎన్నికల కు అన్ని సిద్ధం చేసిన నేఒస్థ్యంలో త్వరలో భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కు సుగమనం అయ్యింది. భవిషా అక్టోబర్ మాసం లో నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశం ఉండచ్చు.

# గుడిసే వాసుల వినతి న్యాయం చేయిస్తానని ఎంపీ రేణుకా చౌదరి హామీ

**ఖమ్మం , సెప్టెంబర్ 30 : ( సమయం న్యూస్ ) :** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 20 , 21వ డివిజన్లలో రెండు దశాబ్దాల నుండి , నివాసముంటున్న నిరుపేదల గుడిసెలను తొలగించిన విషయం గురించి మం గళ వారం హైదరాబాద్ లో కేంద్ర మంత్రి , రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరిని ఆమె క్యాంప్ కార్యాలయంలో కలుసుకొని బాధితులు వినతిపత్రం సమర్పించారు. సుమారు 100 మంది బడుగు బలహీన వర్గాలు ఖమ్మం నగరంలోని 20 , 21 డివిజన్ లలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న సమయంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారం లో వచ్చిన సందర్భంగా జరిగిన ( 2021) ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు కు వెయ్యలేదని కక్ష తో అప్పటి మంత్రి, ఖమ్మం శాసన సభ్యులు పువ్వాడ అజయ్ కుమార్ అదేశాలతో బలహీన వర్గాల చెందిన సుమారు వంద ఇండ్లను తొలగించి ,నిరాశ్రయులను చేశారు అని వినతి పత్రంలో ఆరోపించారు. నాటీ నుంచి నేటి వరకు పగిడిపల్లి నాగేశ్వర్ రావు, నిమ్మల వెంకన్న , ఏడవెల్లి వెంకటేశ్వర్లు మొదలైన వారి ఆధ్వర్యం లో ఇండ్లు కోల్పోయిన వారికి న్యాయం చెయ్యాలని పోరాడుతున్నారు, 2023 లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక గౌరవ తెలంగాణ వ్యవసాయ శాఖ మాత్యులు, ఖమ్మం శాసన సభ్యులు తుమ్మల నాగేశ్వర్ రావు దృష్టి కూడా తీసుకు వెళ్లారు,అయితే ఈ విషయం లో ఫలితం కనిపించక పోవటం తో.. టీపీసీసీ అధికార ప్రతినిధి కొరివి వెంకట్రత్నం ఆధ్వర్యంలో పగిడిపల్లి నాగేశ్వర్ రావు,నిమ్మల వెంకన్న ఏడవల్లి వెంకటేశ్వర్లు ఇండ్లు కోల్పోయిన 100 కుటుంబాలకు న్యాయం చెయ్యాలని, రాజ్యసభ సభ్యురాలు, కేంద్ర మాజీ మంత్రి, శ్రీమతి రేణుకా చౌదరి కి వినతి సమర్పించగా, సంబంధిత అధికారులు, ఖమ్మం శాసన సభ్యులు గౌరవ వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు తో అవసరం అయితే గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఇండ్లు కోల్పోయిన వారికీ న్యాయం జరిగేలా చూస్తానని రేణుక చౌదరి హామీ ఇచ్చారు.



# అమ్మవారి దేవాలయాలను సందర్శించిన..ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరిపేట జైపాల్..



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 30 సమయం న్యూస్. :** దేవీ నవ రాత్రులు, బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఇందులో భాగంగా భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేశారు, ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, మంజుల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు



01-10-25 Samayam_Layout 1 10/1/2025 5:04 AM Page 7



# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు.. జవహర్ నవోదయ విద్యాలయాలు.

**కొడంగల్, సెప్టెంబర్ 30-09(సమయం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మంచి అవకాశం. విద్యాలయంలో ప్రవేశం కోసం వేలాది మంది విద్యార్థులు ఎంతో ఆసక్తి చూపుతారు. చిన్న వయసులోనే ప్రవేశపరీక్షలో పోటీపడి, విజేతలుగా నిలిచే అవకాశం.







**సీటు రావడం అదృష్టంగా భావిస్తారు.**

భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభవంతులైన విద్యార్థుల కోసం, ఆర్థిక,సామాజిక,గ్రామీణ ప్రతికూలతల కారణంగా, వేగవంతమైన అభ్యాసనానికి ప్రాప్యత లేని,ప్రతిభవంతులైన విద్యార్థుల లక్ష్యంగా నడుపుతున్న కేంద్రీయ పాఠశాల వ్యవస్థ జవహర్ నవోదయ విద్యాలయాలు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నది.ఒత్తిడి లేని చదువులు,ఆటపాటలతో,మానసిక ఉల్లాసానికి,విద్యా వికాసానికి కేంద్రంగా మారాయి. 6వ తరగతిలో అడ్మిషన్ తీసుకున్నప్పటి నుండి కళాశాల(ఇంటర్మీడియట్ చివరి సంవత్సరంవరకు)పూర్తయ్యే వరకు విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నాయి.ఎందరో డాక్టర్లు, పోలీసు,సాంకేతిక నిపుణులు ఇతర ఉద్యోగాలు,ఇలా ఎందరినో అందించిన ఘన చరిత్ర జవహర్ నవోదయ విద్యాలయాలకు ఉంది. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను,వెలికి తీసి బంగారు భవిష్యత్తుకు మార్గం చూపిస్తున్నాయి.

**నవోదయకు ఎంపిక కావడం ఇలా**

ఈ విద్యాలయాలలో 6వ తరగతి నుంచి ఎంపిక పరీక్షలు ఉంటాయి. ఏదైనా ప్రభుత్వ,ప్రభుత్వంచే గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలలో 5వ తరగతి చదువుకున్న విద్యార్థులు నుంచి ప్రతి సంవత్సరం ఆన్లైన్ లో దరఖాస్తులను ఆహ్వానిస్తారు. ఒక్కొక్క విద్యాలయంలో 80 సీట్లలో గ్రామీణ విద్యార్థులకు 75% కాగా,మిగతా 25/. పట్టణ విద్యార్థులకు అవకాశం కల్పిస్తారు. దేశంలోని ఇతర విద్యాసంస్థల కంటే,జవహర్ నవోదయ విద్యాలయాలకు ప్రత్యేక గుర్తింపు ఉంది.విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం కృషి చేసే, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం ఉంటుంది.

**ప్రవేశ పరీక్ష మూడు విభాగాలు.**

మేధాశక్తి( మెంటల్ ఎబిలిటీ) పరీక్ష 40 ప్రశ్నలు,50 మార్కులు,60 నిమిషాలు.గణితం 20 ప్రశ్నలు,25 మార్కులు, 30 నిమిషాలు. భాషా నైపుణ్యానికి సంబంధించి 20 ప్రశ్నలు,25 మార్కులు,30 నిమిషాలు.

ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ రూపంలో ఉంటాయి.మొత్తం 2 గంటల వ్యవధిలో 100 మార్కులకు మూడు విభాగాల్లో పరీక్ష నిర్వహిస్తారు.సమాధానాలు ఐసీఆర్ (ఇంటలిజెన్స్ క్యారెక్టర్ రికగ్నిషన్),ఓసీఆర్ (ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్) షీట్లలో అంకెల రూపంలో గుర్తించాలి.నెగిటివ్ మార్కులు ఉండవు.

**మూడు విభాగాల్లో పరీక్ష**

ప్రవేశ పరీక్ష విరామం లేకుండా రెండుగంటలు కొనసాగుతుంది. వంద మార్కులకు 80 ప్రశ్నలతో ప్రశ్నపత్రం ఉంటుంది.మూడు విభాగాలలో ఈ ప్రశ్నలు ఉంటాయి. ప్రతి విభాగంలో ఐచ్ఛిక ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు 1.25 మార్కు ఉంటుంది.రీజనింగ్ మేధా శక్తిలో 50మార్కులకు 40ప్రశ్నలు,గణితంలో 25 మార్కులకు 20 ప్రశ్నలు,తెలుగు లేదా ఆంగ్ల భాషలో నాలుగు పాసేజ్‌లు ఉంటాయి.ఒక్కో పాఠ్యాంశానికి ఐదు ప్రశ్నలు చొప్పన ఉంటాయి.వీటికి 25 మార్కులు ఉంటాయి.

**మేధాశక్తికి అధిక మార్కులు.**

మేధాశక్తి విభాగంలో 50 మార్కులు ఉంటాయి. బొమ్మలతో కూడిన ప్రశ్నలు ఉంటాయి.ప్రశ్న కింద నాలుగు సమాధానాలు బొమ్మల రూపంలో ఉంటాయి. ఈప్రక్రియలో సులభంగా మార్కులు పొందడానికి విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా సమయస్ఫూర్తితో ఆలోచించాల్సి ఉంటుంది.పాత ప్రశ్నపత్రాలను పరిశీలించడం ద్వారా ఇందులో సులువుగా 45 మార్కులు వరకు పొందే అవకాశం ఉంది.

**గణితమే కీలకం.** గణిత విభాగంలో 20 ప్రశ్నలు ఉంటాయి.ఒక్కో ప్రశ్నకు 1.25 మార్కు వంతున,20 ప్రశ్నలకు 25 మార్కులు ఉంటాయి.గణితంలో ఐదోతరగతి వరకు గల అన్ని చాప్టర్లలో ఒకటి లేదా రెండు ప్రశ్నలు అడుగుతారు.గణిత%శీ%లో అధిక మార్కులు సంపాదించ గలిగే విద్యార్థులు దాదాపుగా నవోదయలో సీటు పొందే అవకాశం ఉంది.

**పఠనాసక్తి అంచనా...**భాష పఠనాశక్తిని అంచనా వేసేందుకు భాషా పరీక్ష నిర్వహించనున్నారు.ఈ ప్రశ్నలు 25 మార్కులకు ఉంటాయి.ఈ విభాగంలో ఐదు పాఠ్యాంశాలు ఇస్తారు.ఒక్కో పాఠ్యాంశంలో ఐదు ప్రశ్నలు వంతున నాలుగు పాఠ్యాంశాలలో 25 మార్కులు ఉంటాయి.పాఠ్యాంశాలు ఆధారంగా ఇచ్చే ప్రశ్నలకు సమాధానాలు అన్ని ఒకేలా ఉంటాయి.నిశితంగా గమనిస్తే సమాధానం కచ్చితంగా గుర్తించవచ్చు.

**గుర్తుంచుకోవాల్సిన అంశాలు.**

పరీక్షలు రాసే వారందరూ చిన్నారులే కావడంతో, ఓసీఆర్ షీట్లలో సమాధానాలు గుర్తించాల్సి ఉండటంతో తడబాటు ఉంటుంది. తడబాటు తొలగించేలా ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి. సమాధానాలు గుర్తించడానికి నీలి, నలుపు బాల్‌పెన్ను మాత్రమే వినియోగించాలి.రఫ్ వర్క్ చేయాల్సి వస్తే బుక్‌లెట్‌లో 16వ పేజీని వినియోగించుకోవాలి.వేరే పేజీలను వినియోగించవద్దు. ఒక్కసారి సమాధానం రాసిన తర్వాత మార్చడం,కొట్టివేయడం, దిద్దడం చేయకూడదు.

ఒక ప్రశ్నకు సుమారు నిమిషం పడుతుంది.అందువల్ల అంతకంటే ఎక్కువ సమయం తీసుకోకూడదు.దాన్ని వదిలి,మరో ప్రశ్నకు జవాబు రాసే ప్రయత్నం చేయాలి.దీనివల్ల సమయం ఆదా అవుతుంది. నెగిటివ్ మార్కులు ఉండవు కాబట్టి,వదిలేసిన ప్రశ్నలుంటే అప్పుడు వాటిని ఆలోచించాలి. బుక్‌లెట్‌లోని మూడు విభాగాల్లో అభ్యర్థులు ఉత్తీర్ణులు కావాల్సిందే. అందువల్ల అవసరానికి మించిన సమయం ఒక్కో విభాగంపై వృథా చేయరాదు. ప్రతి 30 నిమిషాలకు ఒకసారి గంట కొడతారు.అది గమనించి పరీక్ష రాయాలి. పరీక్షకు గంట ముందే ఆయా కేంద్రాలకు చేరుకోవాలి.పరీక్ష ప్రారంభమైన తరవాత ఒక్క నిమిషం ఆలస్యమైనా ప్రవేశ కేంద్రంలోనికి అనుమతించరు.ప్రవేశ పరీక్ష :- 13-12-2025 శనివారం ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగును.

**అభ్యర్థులకు సూచనలు.**

పరీక్షకు వెళ్లేటప్పుడు హాల్ టిక్కెట్, ప్యాడ్,నీలం,నలుపు రంగు పెన్నులు తీసుకువెళ్లాలి. ప్రశ్నపత్రంలో అన్ని పేజీలు ప్రింట్, క్రమసంఖ్య,మీడియం సరిగా ఉన్నాయో లేవో చూసుకోవాలి ఫ పరీక్ష కేంద్రానికి గంట ముందుగా వెళ్లాలి.ఓఎంఆర్ షీట్‌లో విద్యార్థి వివరాలు ఉంటాయి.వాటిని సరిచూసుకోవాలి.

ఇల్లూరి క్రాంతి కుమార్.
ప్రధానోపాధ్యాయుడు,
హుస్నేన్ పూర్ కొడంగల్ మండలం

# పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణ

• జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, సెప్టెంబర్ 30 :( సమయం న్యూస్ ) :** జిల్లాలో స్థానిక సంస్థల (గ్రామ పంచాయతీలు, ఎంపిటిసి, జెడ్పిటిసి) ఎన్నికలను పారదర్శకంగా నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో స్థానిక సంస్థ ఎన్నికలను పారదర్శకంగా, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 20 మండలాల్లో 571 గ్రామ పంచాయతీలు, 5214 వార్డులు, 99 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 461 నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు ఉన్నాయనీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 5214 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 737 కేంద్రాల్లో ఏర్పాటు చేశామని, మండల గుర్తింపు ప్రకారం 20 జెడ్పీటీసీలు, 283 ఎంపీటీసీలు, 1580 ఎంపీటీసీ పోలింగ్ స్టేషన్లు, 593 ఎంపీటీసీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 40 జోనల్ అధికారులు, 20 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, 16 ఎస్.ఎస్.టి.టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జులై 10 నాటికి ఉన్న ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 3,88,243, మహిళలు 4,14,425, ఇతరులు 22 మంది కలిపి మొత్తం 8,02,690 మందికి ఓటు వేయడానికి అవకాశం ఉందని తెలిపారు.జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియ రెండు విడతల్లో, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మూడు విడతల్లో నిర్వహించనున్నామని, ప్రతి విడతలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నుండి వెంటనే అమలులోకి వచ్చిందని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారులు రాంబాబు, విజయలక్ష్మి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు 1-10-25 బుధవారం కొడంగల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పరియటన



**కొడంగల్, సెప్టెంబర్,30-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లోని వివిధ మండలాల్లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఈ క్రింది కార్యక్రమాలలో పాల్గొంటారు. 10:00 బొంరాస్ పేట్ మండల కేంద్రంలో లో ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం లో పాల్గొంటారు. 11:00 .దుద్యాల మండల కేంద్రంలో లో ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. 01:00 కొడంగల్ మండల కేంద్రంలో లో ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం లో పాల్గొంటారు. 02:00 దౌల్తాబాద్ మండల కేంద్రంలో లో చెన్నకేశవ ఫంక్షన్ హాల్ నందు ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం లో పాల్గొంటారు. 03:00 దౌల్తాబాద్ మండలం లోని తండా లో నూతన గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొంటారు. 04:00 దౌల్తాబాద్ మండలం లోని బలంపేట్ గ్రామంలో దేవి నవరాత్రులు సందర్భంగా దుర్గమత పూజ కార్యక్రమం లో పాల్గొంటారు.కావున ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,మాజీ ప్రజప్రతినిధులు, యువకులు పాల్గొనాల్సిందిగా కోరుకుంటున్నాము.

# ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం , సెప్టెంబర్ 30 :** ( సమయం న్యూస్ ) ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికలే అధికారి , జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరగనున్న జెడ్పిటిసి, ఎంపీటిసి , గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సన్నాహక సమావేశం నిర్వహించగా . ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ తో పాటు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, అమలు చేయాల్సిన చర్యల గురించి ప్రత్యేక సూచనలు అందించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు జెడ్పిటిసి, ఎంపీటిసి రెండు విడతలుగా గ్రామపంచాయతీ మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు వివరించారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదలై అదే రోజు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై అక్టోబర్ 17న ముగుస్తుందని చెప్పారు. అక్టోబర్ 23, 27 తేదీల్లో జెడ్పిటిసి, ఎంపీటిసి ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫలితాలు నవంబర్ 11న ప్రకటించబడతాయి. గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో మూడు విడతలుగా జరుగుతుందని, పోలింగ్ ముగిసిన రోజే సాయంత్రం ఫలితాలు ప్రకటించబడతాయని కలెక్టర్ వెల్లడించారు.

జిల్లా మొత్తం 22 మండలాల్లో రెండు విడతలుగా జెడ్పిటిసి మరియు ఎంపీటిసి ఎన్నికలు జరగనున్నాయి అని తెలిపారు. మొత్తం 22 జెడ్పిటిసి స్థానాలు, 233 ఎంపీటిసి స్థానాలు ఉండగా, మొదటి విడతలో భద్రాచలం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 113 ఎంపీటిసి స్థానాలకు గాను 602 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, రెండవ విడతలో కొత్తగూడెం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 120 ఎంపీటిసి స్థానాలకు గాను 669 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి అన్నారు. ప్రతి విడతలో 20 శాతం అదనపు రిజర్వ్ పోలింగ్ కేంద్రాలు కూడా సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లా మొత్తం 471 గ్రామ పంచాయతీలు, 4,168 వార్డులు, 4,242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. మొదటి విడతలో 8 మండలాల్లో 159 గ్రామ పంచాయతీలు, రెండవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలు, మూడవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలలో నిర్వహించబడనున్నాయి అని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఎన్నికల వ్యయాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తక్షణ చర్యలు, ఫ్లయింగ్ స్క్వాడ్ కార్యకలాపాలపై చర్చ జరిగింది. ఎన్నికల సమయంలో అధికారులు, సిబ్బంది ఎటువంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనరాదని, ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ ఫొటోలు, క్యాలెండర్లు, వాల్ పోస్టర్లు, కటౌట్లు తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రాజకీయ విగ్రహాలకు ముసుగులు కప్పాలని సూచించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం పంపిణీని గుర్తించి అరికట్టడానికి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ప్రత్యేక చర్యలు చేపడతాయని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్‌తోనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, పబ్లిక్ పార్కులు వంటి ప్రదేశాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై రాసిన నినాదాలను చెరిపివేయాలని అధికారులన కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పోలీసు శాఖ పకడ్బందీగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద చట్టం, శాంతి భద్రతలు కాపాడటానికి మూడు అంచల భద్రత ఏర్పాటు కు ప్రత్యేక బలగాలు నియమించబడ్డాయని, అక్రమంగా నగదు, మద్యం పంపిణీ అడ్డుకట్ట వేసేందుకు గాను అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద చెక్ పోస్టులు ఏర్పాటుచేసి అక్రమ రవాణా వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా, ఎటువంటి ఒత్తిడి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీసులు పూర్తిస్థాయి సహకారం అందిస్తారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో ఏ ఈ ఆర్ ఓ లు, నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు మరియు ఎం పి ఓ లు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ బగలాముఖి శక్తి పీఠం ను దర్శించుకున్న ఆకుల రాణి రామకృష్ణ కుటుంబ సభ్యులు.!!



**శివంపేట సెప్టెంబర్ 30 (సమయం న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా నిలచిన శ్రీ భగలాముఖి శక్తిపీఠం ను మంగళవారం ఆకుల రాణి రామకృష్ణ కుటుంబ సభ్యులు భగలాముఖి శక్తిపీఠం అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం బగలాముఖి శక్తిపీఠం అమ్మవారికి ఓడి బియ్యం పోసి వేద పండితులు పూజారిచే ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయమును మరియు షిరిడి సాయిబాబా దేవాలయమును దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. గురు పీఠం ట్రస్ట్ సభ్యులు ఆకుల రాణి రామకృష్ణ పుణ్య దంపతులను ఘనంగా శాలువతో సన్మానించారు.

# కుటుంబం కై సమయాన్ని కేటాయించండి

● వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హన్మకొండ సెప్టెంబర్30( సమయం న్యూస్). :** నిరంతరం విధులు నిర్వహించి నేడు పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులు ఇకనైనా తమ కుటుంబ సభ్యులతో గడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సుధీర్ఘ కాలం పని చేసి పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు.పదవీ విరమణ పొందిన వారిలో , ఎస్. ఐలు జే. మనోహర్ రాజు, వి. చంద్రమౌళి, ఆర్. ఎస్. ఐ యండి నయీమ్, ఏ.ఆర్.ఎస్.ఐలు స్. కుమారస్వామి, ఎస్. డి సుజావుద్దీన్, జే. ప్రభాకర్ రెడ్డి, వి. సారయ్య వున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీ సేవలు నేటి తరం పోలీసులకు అదర్శంగా నిలుస్తుందని, నేటి ఈ ప్రశాంత వాతావరణానికి మీ సేవలే కారణమని, మీ అందించిన సేవలు మరువమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్,ఏసీపీ నాగయ్య,ఆర్. ఐలు సతీష్,స్పర్జన్ రాజ్, ఆర్.ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ సలహా దారు పోచారం శ్రీనివాస్ రెడ్డి



**బాన్సువాడ సెప్టెంబర్30( సమయం న్యూస్). :** బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదొవ రోజు శ్రీ దుర్గా దేవి అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు,ఈ సందర్భంగా సతి సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు బి శ్రీమతి పుష్ప దంపతులు,ఆలయ ధర్మకర్త శ్రీ పోచారం శంభు రెడ్డి గారు – శ్రీ పోచారం ప్రేమల దంపతులు, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి పోచారం సోని రెడ్డి గారు ఈ పూజ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వరంగల్ నగరం. పెరుకవాడ 33 డివిజన్ లో నేడు ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు .





**వరంగల్ సెప్టెంబర్ 30 (సమయం న్యూస్) :** ఈరోజు వరంగల్ నగరపాలక పెరుకవాడ 33 డివిజన్ లో ఘనంగా సభ్యుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు పూర్తి ఏర్పాట్లు దిడ్డి నరేందర్. దిడ్డి నాగరాజు. ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బతుకమ్మ సంబరాలు అనేటివి మొదటగా బొడ్డెమ్మతో ప్రారంభమవుతుంది తొలత 9 రోజులు బోడెమ్మడుతారు అనంతరం తొమ్మిది రోజులు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభించి సద్దుల బతుకమ్మతో ముగిస్తారు ఈ సంబరాలు పక్షం రోజులు జరుగుతాయి ఇది కేవలం తెలంగాణ రాష్ట్ర పండుగ ఈ పండుగను దేశ విదేశాల లో కూడా మన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ అక్కడ కూడా బతుకమ్మ ఆడడం జరుగుతుంది అలా తొమ్మిది రోజులు ఆడిన బొడ్డెమ్మను నీళ్లలో నిమజ్జనం చేస్తారు అనంతరం మరల తొమ్మిది రోజులు బతుకమ్మను ఆడే 9వ రోజు సద్దుల బతుకమ్మ నీళ్లలో నిమజ్జనం చేస్తారు ఈ నిమజ్జనంతో బతుకమ్మ వేడుకలు ముగుస్తాయి ఈ వేడుకల్లో పెరకవాడ తదితర ప్రాంతాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలు.

● జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




**నిర్మల్ సెప్టెంబర్ 30( సమయం న్యూస్). :** జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల నిర్వహణకు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ అధికారి ఎలక్షన్ కోడ్ తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ఎన్నిలక కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ఎటువంటి రాజకీయ ఫ్లెక్సీలు, వాల్ పెయింటింగ్స్ ఉండకూడదని అన్నారు. రాజకీయ పార్టీల కార్యక్రమాలకు అధికారుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయానికి సంబంధించిన వివరాలను అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద ఇప్పటికే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, అధికారులు ఎప్పటికప్పుడు చెక్ పోస్టులను తనికి చేస్తూ ఉండాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఎఫ్ఎస్టి, విఎస్టి, ఎస్ఎస్టీ బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వివరించారు. రూట్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు ముందుగానే వెళ్లి, ఆయా మార్గాల్లో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో చూడాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు విస్తృత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

● రెండవ సాధారణ ఎన్నికల సన్నాహక సమావేశంలో

● జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం సెప్టెంబర్30 ( సమయం న్యూస్). :** ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరగనున్న జెడ్పిటిసి, ఎంపీటిసి మరియు గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, అమలు చేయాల్సిన చర్యల గురించి ప్రత్యేక సూచనలు అందించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ పాటిల్ మాట్లాడుతూ..జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు జెడ్పిటిసి, ఎంపీటిసి రెండు విడతలుగా మరియు గ్రామపంచాయతీ మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు వివరించారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదలై అదే రోజు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై అక్టోబర్ 17న ముగుస్తుందని చెప్పారు. అక్టోబర్ 23, 27 తేదీల్లో జెడ్పిటిసి, ఎంపీటిసి ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫలితాలు నవంబర్ 11న ప్రకటించబడతాయి. గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో మూడు విడతలుగా జరుగుతుందని, పోలింగ్ ముగిసిన రోజే సాయంత్రం ఫలితాలు ప్రకటించబడతాయని కలెక్టర్ వెల్లడించారు.

జిల్లా మొత్తం 22 మండలాల్లో రెండు విడతలుగా జెడ్పిటిసి మరియు ఎంపీటిసి ఎన్నికలు జరగనున్నాయి అని తెలిపారు. మొత్తం 22 జెడ్పిటిసి స్థానాలు, 233 ఎంపీటిసి స్థానాలు ఉండగా, మొదటి విడతలో భద్రాచలం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 113 ఎంపీటిసి స్థానాలకు గాను 602 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, రెండవ విడతలో కొత్తగూడెం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 120 ఎంపీటిసి స్థానాలకు గాను 669 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి అన్నారు. ప్రతి విడతలో 20 శాతం అదనపు రిజర్వ్ పోలింగ్ కేంద్రాలు కూడా సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లా మొత్తం 471 గ్రామ పంచాయతీలు, 4,168 వార్డులు, 4,242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. మొదటి విడతలో 8 మండలాల్లో 159 గ్రామ పంచాయతీలు, రెండవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలు, మూడవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలలో నిర్వహించబడనున్నాయి అని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో ఎన్నికల వ్యయాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తక్షణ చర్యలు, ఫ్లయింగ్ స్క్వాడ్ కార్యకలాపాలపై చర్చ జరిగింది. ఎన్నికల సమయంలో అధికారులు, సిబ్బంది ఎటువంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనరాదని, ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ ఫొటోలు, క్యాలెండర్లు, వాల్ పోస్టర్లు, కటౌట్లు తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రాజకీయ విగ్రహాలకు ముసుగులు కప్పాలని సూచించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం పంపిణీని గుర్తించి అరికట్టడానికి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ప్రత్యేక చర్యలు చేపడతాయని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్‌తోనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, పబ్లిక్ పార్కులు వంటి ప్రదేశాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై రాసిన నినాదాలను చెరిపివేయాలని అధికారులన కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ పకడ్బందీగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద చట్టం, శాంతి భద్రతలు కాపాడటానికి మూడు అంచల భద్రత ఏర్పాటు కు ప్రత్యేక బలగాలు నియమించబడ్డాయని, అక్రమంగా నగదు, మద్యం పంపిణీ అడ్డుకట్ట వేసేందుకు గాను అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద చెక్ పోస్టులు ఏర్పాటుచేసి అక్రమ రవాణా వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా, ఎటువంటి ఒత్తిడి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీసులు పూర్తిస్థాయి సహకారం అందిస్తారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఏ ఈ ఆర్ ఓ లు, నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు మరియు ఎం పి ఓ లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దూరు పట్టణ కేంద్రంలోసద్దుల బతుకమ్మ సంబరాలు

**మద్దూరు మున్సిపాలిటీ(మం)సెప్టెంబర్,30-09 (సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మున్సిపాలిటీలో సద్దుల బతుకమ్మ కార్యక్రమాన్ని ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైర్మన్ ముద్ది బీములు, జంగం బాబు, పురుషోత్తం, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆట పాటలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.





# ఉప్పల లక్ష్మణ్ రాకతో ఆదిలాబాద్‌లో ప్రకంపనలు!

**ఆదిలాబాద్ సెప్టెంబర్30 ( సమయం న్యూస్). :** జర్నలిస్టుల గొంతుక వినిపించేందుకు మాజీ సభ్యులు రంగంలోకి!

ఫిరోజ్ ఖాన్, ఎడిటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు

ఉత్తర తెలంగాణాలో ఉద్రిక్తత.. ఆదిలాబాద్ జిల్లాలో మీడియా స్వేచ్ఛ, జర్నలిస్టుల భద్రత, సమస్యలపై పర్యవేక్షణ లోపించిందనే తీవ్ర ఆరోపణల నేపథ్యంలో, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు శ్రీ ఉప్పల లక్ష్మణ్ జిల్లా పర్యటనకు సిద్ధమయ్యారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల సునామీకి, స్థానిక జర్నలిస్టుల అనంతమైన సమస్యలకు పరిష్కారం చూపడానికి ఆయన రాక ఒక కీలక ఘట్టంగా మారనుంది.ఉప్పల లక్ష్మణ్ ఎందుకు వస్తున్నారు?జర్నలిస్టుల సమస్యల పరిష్కారం.. ప్రధానంగా, స్థానిక విలేకరులు, మీడియా ప్రతినిధులు ఎదుర్కొంటున్న భద్రత లేమి, వేధింపులు, వృత్తిపరమైన ఒత్తిళ్లు వంటి అంశాలపై ఆయన దృష్టి సారిస్తారు.క్షేత్రస్థాయి నివేదిక: %ాజ×% యొక్క మాజీ సభ్యుడిగా, ఆయన జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై క్షేత్రస్థాయి పరిశీలన చేసి, వాస్తవాలను సేకరిస్తారు. ఈ నివేదిక జాతీయ స్థాయిలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. "పర్యవేక్షణ శూన్యం"పై దృష్టి: ఫిర్యాదులు పెద్ద మొత్తంలో ఉన్నా ఆరోపణలను ఆయన బృందం లోతుగా పరిశీలిస్తుంది. లక్ష్మణ్ పర్యటనతో, మీడియా రంగానికి సంబంధించిన ప్రతి చిన్న వివరాలు కూడా దాచడానికి వీలు లేకుండా సమాజం ముందుకు తీసుకురాబడతాయి. నిజాలను నిర్భయంగా బయటపెట్టే విలేకరుల పక్షాన నిలబడి, వారి గొంతుకను ఢిల్లీ వరకు వినిపించేందుకు ఈ పర్యటన ఎంతగానో దోహదపడుతుంది. ఈ పరిణామం ఆదిలాబాద్ జిల్లా యంత్రాంగానికి ఒక పెద్ద సవాలుగా మారింది. జర్నలిస్టులకు న్యాయం, ప్రజలకు నిజం అందించేందుకు ఈ పర్యటన ఒక మైలురాయి కానుంది.

# ఏఆర్టిక్ డిసెక్షన్ కేసుల్లో సమయానికి శస్త్రచికిత్స అత్యవసరం

**డా. లోకేశ్వరరావు సజ్జ,సీనియర్ కన్సల్టెంట్ కార్డియోథోరాసిక్ సర్జన్, స్టార్ హాస్పిటల్స్ & చైర్మన్, సజ్జ హార్ట్ ఫౌండేషన్**



**హైదరాబాద్ సెప్టెంబర్30( సమయం న్యూస్).:** డా. లోకేశ్వరరావు సజ్జ,సీనియర్ కన్సల్టెంట్ కార్డియోథోరాసిక్ సర్జన్, స్టార్ హాస్పిటల్స్ చైర్మన్, సజ్జ హార్ట్ ఫౌండేషన్

కొన్ని కేంద్రాలు అధునాతన శస్త్రచికిత్సా పద్ధతులను అవలంబిస్తుండగా, మరికొన్ని పరిమిత మౌలిక సదు-పాయాలు, ఆలస్యంగా రోగులు రావడం మరియు ఆలస్యంగా రోగ నిర్ధారణ వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. అయితే, ఇందులో ప్రధానంగా గుర్తించాల్సిన విషయం స్పష్టంగా ఉంది: 'ప్రత్యేక కార్డియాక్ కేంద్రాలలో సకాలంలో శస్త్రచికిత్స చేయడం ప్రాణాలను కాపాడుతుంది'ఏవోర్టిక్ డిసెక్షన్: నిశ్శబ్దంగా సంభవించే అత్యంత ప్రమాదకరమైన అత్యవసర పరిస్థితి 'ఏవోర్టిక్ డిసెక్షన్' అనేది చాలా అరుదుగా వచ్చే, ప్రాణాంతకమైన పరిస్థితి. దీనిలో గుండె నుండి రక్తాన్ని తీసుకువెళ్ళే ప్రధాన రక్తనాళం అయిన బృహద్ధమని లో చీలిక ఏర్పడుతుంది. ఈ చీలిక వేగంగా వ్యాపిస్తుంది మరియు చికిత్స చేయకపోతే, కొన్ని గంటల్లోనే ప్రాణాంతకం కావచ్చు. చికిత్స చేయకుండా వదిలేస్తే, మరణ ప్రమాదం ప్రతి గంటకు 1%-%2% పెరుగుతుందని పరిశోధనలు చెబుతున్నాయి.

**భారతదేశంలో ఇది ఎంత సాధారణం?**

ప్రపంచవ్యాప్తంగా, ఈ సంఘటనలు సంవత్సరానికి సుమారు లక్ష మందికి గాను 3%-%6 కేసులుగా నమోదవుతున్నాయి.

భారతదేశంలో, తాజా నివేదికల ప్రకారం, ప్రతి సంవత్సరం లక్ష మందిలో 5%-%6 కేసులు సంభవిస్తున్నాయి.

1.4 బిలియన్ల జనాభాతో, ఇది ప్రతి సంవత్సరం వేలాది మంది భారతీయులకు ప్రమాదం కలిగిస్తుంది.

లి దురదృష్టవశాత్తూ, చాలా కేసులను సరైన నిర్ధారణ లేకపోవడం లేదా గుండెపోటు (లేదా పక్షవాతం గా పొరపాటుగా నిర్ధారిస్తున్నారు, కొన్ని సార్లు రోగులు ఆసుపత్రికి చేరుకోకముందే మరణిస్తున్నారు.

**ఎవరికి ప్రమాదం ఎక్కువ?**

అధిక రక్తపోటు అతిపెద్ద ప్రమాద కారకం.

50 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు గల పురుషులు ఎక్కువగా ప్రభావితమవుతారు.

మార్ఫాన్ సిండ్రోమ్ లేదా బైకస్పిడ్ ఏవోర్టిక్ వాల్వ్ వంటి జన్యుపరమైన సమస్యలు ఉన్నవారికి ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.అకస్మాత్తుగా వచ్చే ఛాతి నొప్పి, తీవ్రమైన వెన్ను నొప్పి, మూర్ఛ సంకేతాలను నిర్లక్ష్యం చేయకూడదు. ప్రాణాలను రక్షించడానికి ప్రజలలో అవగాహన మరియు వైద్యులు సకాలంలో గుర్తించడం చాలా అవసరం.

**శస్త్రచికిత్స: ప్రాణాలను రక్షించే ఏకైక చికిత్స**

అక్యూట్ టైప్ ఏవోర్టిక్ డిసెక్షన్ కోసం, శస్త్రచికిత్స మాత్రమే నిరూపితమైన చికిత్స. అత్యవసర శస్త్రచికిత్సలో చీలిక ఏర్పడిన బృహద్ధమని భాగాన్ని కృత్రిమ గ్రాఫ్ట్ తో భర్తీ చేస్తారు, తద్వారా చీలిక లేదా గుండె వైఫల్యాన్ని నివారిస్తారు.

**శస్త్రచికిత్స లేకుండా:** చాలా మంది రోగులు కొన్ని రోజుల కంటే ఎక్కువ బ్రతకలేరు.

**శస్త్రచికిత్సతో:** ప్రాణాలు నిలిచే అవకాశం గణనీయంగా మెరుగుపడుతుంది మరియు రోగులు దీర్ఘకాలికంగా కోలుకుంటారు.

సరికొత్త నూతన విధానం: ది ఫ్రోజెన్ ఎలిఫెంట్ ట్రంక్ గతంలో, శస్త్రచికిత్సలు కేవలం పైభాగంలో ఉన్న బృహద్ధమనిని భర్తీ చేయడంపై మాత్రమే దృష్టి సారించాయి. నేడు, ఫ్రోజెన్ ఎలిఫెంట్ ట్రంక్ విధానం వంటి కొత్త పద్ధతులు ఓపెన్ సర్జరీని స్టెంట్ గ్రాఫ్ట్‌తో కలుపుతాయి. ఈ విధానం తక్షణ చీలికను సరిచేయడమే కాక, ఆర్చ్ మరియు కిందకు వెళ్ళే బృహద్ధమనిని కూడా రక్షిస్తుంది, భవిష్యత్తులో వచ్చే సమస్యలను తగ్గిస్తుంది మరియు రోగులలో జీవన నాణ్యతను మెరుగుపరుస్తుంది.

ప్రజలకు సందేశంగుండెపోటు లేదా పక్షవాతం లాగా ఏవోర్టిక్ డిసెక్షన్ గురించి జనాలకి అంతగా తెలియక పోవచ్చు, కానీ ఇది కూడా చాల ప్రమాదకరం.ఈ పరిస్థితిపై అవగాహన, లక్షణాలను త్వరగా గుర్తించడం, మరియు కార్డియాక్ సర్జరీ కేంద్రానికి తక్షణమే చేరుకోవడం వలన ప్రాణాలను కాపాడవచ్చు. ఫ్రోజెన్ ఎలిఫెంట్ ట్రంక్ వంటి అధునాతన శస్త్రచికిత్స విధానాలతో, చాలా మంది రోగులు కోలుకున్న తర్వాత చురుకైన మరియు అర్థవంతమైన జీవితాలను తిరిగి గడపగలరని డాక్టర్ లోకేశ్వరరావు సజ్జ అన్నారు.

ముగింపుఏవోర్టిక్ డిసెక్షన్ అనేది నిశ్శబ్దంగా సంభవించే అత్యంత ప్రమాదకరమైన అత్యవసర పరిస్థితి, దీన్ని సమయానికి గుర్తించి, శస్త్రచికిత్స చేయడం అత్యవసరం. స్టార్ హాస్పిటల్స్ (హైదరాబాద్) సీనియర్ కన్సల్టెంట్ కార్డియోథోరాసిక్ సర్జన్, సజ్జ హార్ట్ ఫౌండేషన్ చైర్మన్ డా. లోకేశ్వరరావు సజ్జ గారు, తన దేశవ్యాప్త సర్వే మరియు నిరంతర ప్రయత్నాలతో భారతదేశం అంతటా రోగుల కోసం అవగాహన పెంచడంలో మరియు చికిత్స ఫలితాలను మెరుగుపరచడంలో అగ్రగామిగా కొనసాగుతున్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో దుర్గామాత నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలి.

**బోధన ఎసిపి శ్రీనివాస్.**





**బోధన్. సెప్టెంబర్ 30.సమయం న్యూస్. :** బోధన్ పట్టణంలో ఈరోజు మధ్యాహ్నం బోధన్ పోలీస్ స్టేషన్లో దుర్గామాత ఉత్సవ కమిటీ నిరాహాలతో బోధన్ ఏసీపీ శ్రీనివాసరావు. శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కమిటీ సభ్యులందరూ నిమర్జనం కార్యక్రమాన్ని ప్రశాంతమైన వాతావరణం లో . సకాలంలో పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఎవరు కూడా వదంతులు నమ్మవద్దని. ఆయన కోరారు ఉత్సవ కమిటీ సభ్యులందరూ. పోలీస్ శాఖతో సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బోధన్ ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణ మాట్లాడుతూ . దుర్గామాత నిమర్జనం సమయంలో డీజే లకు అనుమతి లేదని. రాష్ట్రం లో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున డీజే లు ఎవరు కూడా నిర్వహించరాదని ఆయన తెలిపారు. ఎవరైనా రూల్స్ ను అతిక్రమిస్తే. వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై హబీబ్ ఖాన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పాండవుల చెరువు ఏర్పాట్లను పరిశీలించిన గజ్వేల్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బారు అరవింద్





**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 30 :** గజ్వేల్ లో బుధవారం సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా నిన్నటి రోజున గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ ని కలిసి పాండవుల చెరువు వద్ద ఆడపడుచులకు చిన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచి సౌకర్యాలు కల్పించాలని కోరడం జరిగింది చెప్పగానే స్పందించిన కమిషనర్ బాలకృష్ణ అనుకున్న దానికంటే ఎక్కువగానే ఎల్ఇడి లైట్లు గాని మెట్ల కలర్స్ గాని చూడగానే చాలా వెలుతురుతో అందంగా కనిపించే విధంగా చెరువు చుట్టూ ఉన్న రోడ్లు గుంతల గా ఉంటే గుంతలు లేకుండా పూడ్చడం జరిగింది కమిషనర్ మున్సిపల్ సిబ్బంది సద్దుల బతుకమ్మ పండగ తగినట్టుగానే ఏర్పాట్లు చేయడం జరిగింది. దీనికి వారికి బిజెపి మండల పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తో పాటు గజ్వేల్ టౌన్ బిజెపి నాయకులు పొట్టి లక్ష్మణ్ కూడా పాల్గొనడం జరిగింది

# కొడంగల్ నూతన తహసీల్దార్ గా పుట్టపక.రాంబాబు బాధ్యతలు చేపట్టారు.



**కొడంగల్ మున్సిపాలిటీ( మం)సెప్టెంబర్,30-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణ తహేసిల్దార్ గా పుట్టపక.రాంబాబు బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ దీపక్ శ్యామ్సన్ ను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానం లో హైదరాబాద్ లోని సెక్రటరియేట్ లో విధులు నిర్వహిస్తున్న పుట్టపక. రాంబాబు మంగళవారం నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించాలి

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్, సెప్టెంబర్ 30( సమయం న్యూస్). :** స్థానిక. సంస్థల ఎన్నికలను సమ-ర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో మంగళవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పక పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలతో పాటు, గ్రామ పంచాయతీ ఎన్నికలను రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, పెట్రోల్ బంక్ తదితర ప్రదేశాలలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు.

అక్టోబర్ 9 న నోటిఫికేషన్ వస్తుందని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 9 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 23న మొదటి విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 27 న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. నవంబర్ 11న ఓట్ల లెక్కింపు నిర్వహించబడుతుందని అన్నారు. గ్రామ పంచాయతీ ఫేజ్ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, నవంబర్ 4న మొదటి పోలింగ్ జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ ఫేజ్%-××% ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని వివరించారు. నవంబర్ 8న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మొదటి, రెండవ విడతలలోనూ ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, అనంతరం పోలింగ్ రోజునే మధ్యాహ్నం 2.00 గంటల నుండి కౌంటింగ్ జరిపి ఫలితాలు వెల్లడించడం జరుగుతుందని వివరించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష పార్టీల నాయకుల పై అక్రమ కేసులు సహించం.

- ఎంపీ వద్దిరాజు.



**ఖమ్మం సెప్టెంబర్30( సమయం న్యూస్).:** ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, కందాళ, చంద్రావతి,జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో%కాంగ్రెస్ నాయకుల అరాచకాలు, దౌర్జన్యాలు పెచ్చుమీరిపోయాయని, ప్రధాన ప్రతిపక్షానికి చెందిన వారిపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు.అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతో పోలీసులు వేధింపులకు గురి చేయడంతో బానోత్ రవి ఆత్మహత్యకు యత్నించడం జరిగిందన్నారు.ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి,బానోత్ చంద్రావతి, జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ తదితర నాయకులతో కలిసి ఖమ్మం తెలంగాణ భవన్ లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు.ఈ జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రధాన పక్షానికి చెందిన నాయకులను రాజకీయంగా అణచివేయాలని ప్రయత్నిస్తున్నారని ఎంపీ రవిచంద్ర ఆవేదన చెందారు.ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే,వార్తలు రాసే వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడం రాష్ట్రమంతటా కూడా నిత్యకృత్యంగా మారిందని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.అధికార పార్టీ నాయకుల దురాగతాలను వ్యతిరేకిస్తూ ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలని బీఆర్ఎస్ శ్రేణుల నుంచి వత్తిళ్లు ఉన్నా కూడా శాంతియుత పరిస్థితులకు భంగం కలుగొద్దనే ఉద్దేశంతో ఆగిపోయామని ఎంపీ రవిచంద్ర చెప్పారు.బీఆర్ఎస్ నాయకుడు రవిని వేధిస్తున్న వారిపై పోలీసులు ఇప్పటి దాక కేసు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు.అధికార పార్టీకి చెందిన నాయకులు పోలీసులను ప్రయోగించి బీఆర్ఎస్ వారిపై ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ విజయఢంకా మోగించడం తథ్యమని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.సమావేశం అనంతరం రవిచంద్ర,మధు, వెంకటవీరయ్య, ఉపేందర్ రెడ్డి, చంద్రావతి,కమల్ రాజ్,ఉప్పల వెంకట రమణ,ఖమర్,బెల్లం వేణు తదితర నాయకులు నగర పోలీసు కమిషనర్ సునీల్ దత్ ను కలిసి రవిని వేధింపులకు గురి చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి,చట్ట ప్రకారం శిక్షించాలంటూ వినతిపత్రం అందజేశారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి

- వనదుర్గ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



**పటాన్ చెరు, జిన్నారం సెప్టెంబర్ 30(సమయం న్యూస్) :** జిన్నారం మున్సిపల్ పరిధిలోని వనదుర్గ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల లో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు కోరుకున్నారు. అనంతరం భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో విజయవంతం చేశారు. స్థానిక ప్రజలు ఈ అన్నదానాన్ని ఎంతో ఆనందంగా స్వీకరించారు. ప్రతి ఏడాది శరన్నవరాత్రి సందర్భంగా వనదుర్గ ఆలయంలో జరిగే ఈ ధార్మిక కార్యక్రమాలకు భక్తులు తరలి వస్తారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు వెంకటేశ్ గౌడ్, లావణ్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు. యువకులు, భక్తులు సేవా కార్యక్రమాలలో చురుకుగా ముందుకు వచ్చి అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమం విజయవంతం కావడంలో గ్రామస్తుల సమిష్టి సహకారం ప్రశంసనీయమని నిర్వాహకులు తెలిపారు. మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాలు సమాజంలో ఐక్యత, సానుభూతిని పెంపొందిస్తాయని, అన్నదానం మహాదానం అని పేర్కొన్నారు. వనదుర్గ ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో రావడం సంతోషకరమని తెలిపారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందించారు. ఈ విధంగా జిన్నారం వనదుర్గ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ కొనసాగుతున్నాయి.

# జిల్లాలో పరిశ్రమల స్థాపనకు గడువులోగా అనుమతులు.

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి.



**మహబూబా నగర్ ,సెప్టెంబర్30( సమయం న్యూస్). :** జిల్లాలోని పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి అనుమతులను గడువులోగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో పరిశ్రమల పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలకు టి.జి. ఐ పాస్ కింద వివిధ శాఖల ద్వారా మంజూరు చేయాల్సిన అనుమతులను సమీక్షించి నిర్దేశిత గడువులోగా జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా చేయవలసిన పనులు మరియు మంజూరులను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. టీ ప్రైడ్ పథకం కింద షెడ్యూల్ కులాలకు చెందిన వారికి 7, షెడ్యూల్ ట్రైబ్ చెందిన వారికి 14, మొత్తం 21 మందికి వాహన పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జి.ఏం.యాదయ్య,ఎల్.డి. ఎం.చంద్ర శేఖర్,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. జనార్ధన్,కాలుష్య నియంత్రణ మండలి సహాయ పర్యావరణ ఇంజనీర్ సాయి దివ్య,టి.జి. ఐ ఐ సి జోనల్ కార్యాలయం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దలు తమ ప్రేమను ఒప్పుకోలేదని రైలు కింద పడి ప్రేమ జంట బలవన్మరణం



**గుంటూరు సెప్టెంబర్30( సమయం న్యూస్).:** గుంటూరు ఎన్ ఆర్ఐటీ కాలేజీ లో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతూ, కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్న గోపికృష్ణ(20), లక్షీ ప్రియాంక(20)పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకొని, తమకు రక్షణ కల్పించాలని ఈ నెల 5న పట్టాబిపురం పోలీసులను ఆశ్రయించిన ఈ ప్రేమ జంటఇరువురి తల్లిదండ్రులను పిలిపించగా, వారు ప్రేమ పెళ్లికి ఒప్పుకోకపోవడంతో, తాము సొంతంగా తమ కాళ్లపై బ్రతుకుతామని వెళ్ళిపోయిన ప్రేమ జంటఈలోగా ఏం జరిగిందో ఏమో, ఈ నెల 27న గుంటూరు నుండి మార్కాపురం వైపు వెళ్లే రైలుకు ఎదురుగా వెళ్ళి నిలబడి బలవన్మరణానికి పాల్పడిన గోపికృష్ణఈ విషయం తెలిపి మరుసటి రోజు అదే ప్రాంతంలో ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్న లక్ష్మీ ప్రియాంకప్రేమ విషయంలో మనస్తాపంతో ఇద్దరు బలవన్మరణానికి పాల్పడ్డారని నిర్ధారణకు వచ్చిన రైల్వే పోలీసులు

# జీహెచ్ఎంసి పురోగతిలో మీ సేవలు మరువలేనివి

- కమిషనర్ ఆర్ వి కర్ణన్
- పదవి విరమణ పొందిన 19 మంది జిహెచ్ఎంసి అధికారులు,
- ఉద్యోగులకు ఆత్మీయ సత్కారం



**హైదరాబాద్, సెప్టెంబర్ 30 ( సమయం న్యూస్). :** జీహెచ్ఎంసి పురోగతిలో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సేవలు మరువలేనివనీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. మంగళవారం సాయంత్రం హెడ్ ఆఫీస్ లో పదవీ విరమణ పొందిన వివిధ స్థాయిలోని 19 మంది అధికారులు, ఉద్యోగులను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ శాలువా , పూల దండలతో సత్కరించారు. గిఫ్ట్ లను బహుకరించారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ... పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులందరూ తమ ఉద్యోగ జీవితంలో ఎంతో నిబద్ధత, అంకిత భావంతో సేవలందించారన్నారు. వారి కృషి, అందించిన సేవలు తమ సహచర ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. రిటైర్మెంట్ అన్నది జీవితంలో కొత్త అధ్యాయం లాంటిదని, రిటైర్మెంట్ పొందిన వారు వారి కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ, తమ ఆసక్తులకు ప్రాధాన్యం ఇస్తూ ఆరోగ్యంతో, ఆనందంగా గడపాలని ఆయన సూచించారు. వారి ముమ్ముందు జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని కోరారు. జోనల్ కమిషనర్ లు అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, అదనపు కమిషనర్ కే వేణుగోపాల్ ,పిఆర్ఓ మామిండ్ల దశరథం,శారద లు పాల్గొన్నారు.

**డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన సాత్విక్ నాయక్ కు సత్కారం...** జీహెచ్ఎంసీ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన సాత్విక్ నాయక్ కుజీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో అదనపు కమిషనర్ కే వేణుగోపాల్ , పిఆర్ఓ మామిండ్ల దశరథం, జీహెచ్ఎంసీ అధికారులు, ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. సాత్విక్ నాయక్ ప్రస్థానం స్ఫూర్తిదాయకం అని అదనపు కమిషనర్ తెలిపారు.

# యాస్పిరేషన్ పారా మీటర్లు పకడ్బందీగా నమోదు చేయాలి.

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి సెప్టెంబర్30( సమయం న్యూస్). :** మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో పలిమెల, మహాముత్తారం మండలాల యాస్పిరేషన్ పారా మీటర్లు నమోదుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాస్పిరేషన్ ఇండికేటర్స్ నమోదు ఖచ్చితంగా, పారదర్శకంగా ఉండాలని, ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్దిష్టమైన సమయానికి పూర్తిచేయాలని సూచించారు. విద్య, వైద్య ఆరోగ్యం, ఉద్యాన, వ్యవసాయం, మహిళా శిశు సంక్షేమం వంటి విభాగాల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసి, గ్రామ స్థాయిలో డేటా నమోదు లో ఎలాంటి లోపాలు, వ్యత్యాసం రాకుండా ఖచ్చితత్వం వుండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జనాభా, వసతులు, అభివృద్ధి సూచికలు, శిశు , మాతృ ఆరోగ్యం, విద్యా ప్రమాణాలు, పంటల ఉత్పాదకత వంటి అంశాలను సమగ్రంగా నమోదు చేసి, సమయానికి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సీపీఓ బాబూరావు, డిఆర్డీఓ బాలకృష్ణ, పశు సంవర్ధక శాఖ డిడి డా కుమార స్వామి, మహిళా, శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరీ, డీఈఓ రాజేందర్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఉద్యానవనశాఖ అధికారి సునీల్ కుమార్, వ్యవసాయ అధికారి బాబూరావు, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, యాస్పిరేషన్ ఫెలో పృద్వి తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉంది

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
-స్థానిక సంస్థల ఎన్నికల పై పత్రిక
-సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**-పెద్దపల్లి, సెప్టెంబర్-30( సమయం న్యూస్). :** పెద్దపల్లి జిల్లాలో స్థానిక సంస్థలు (గ్రామ పంచాయతీలు, ఎంపిటిసి, జడ్పిటిసి) ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎంపీటీసీ జడ్పిటిసి స్థానిక సంస్థలను రెండు విడతలలో మరియు గ్రామ పంచాయతీ ఎన్నికలు రెండు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని , అదే ప్రకారం పెద్దపల్లి జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 13 మండలాల్లో 263 గ్రామ పంచాయతీలు, 2432 వార్డులు, జిల్లా వ్యాప్తంగా 2432 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 273 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 198728, మహిళలు 205439, ఇతరులు 14 మంది కలిపి మొత్తం 404181 మందికి ఓటు ఇవ్వడానికి అవకాశం ఉందని, ప్రతి విడతలో మండల వారీగా గ్రూప్ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలకు సరిపడా ఏర్పాట్లు, ఇంచార్జి నియామకాలు, బ్యాలట్ బాక్స్‌లు, పోలింగ్ బూత్‌లు, పార్టీ ప్రతినిధులతో సంప్రదింపులు, షెడ్యూల్ వివరాల అనుసరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అన్ని పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో పాటు స్థానిక నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం సన్నద్ధంగా ఉందని అన్నారుపోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటా యిస్తామని అన్నారు . మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందిస్తామని తెలిపారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకుంటున్నట్లు అ న్నారు .డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి –పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అనంతరం పాత్రికేయులకు ఉన్న వివిధ సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశములో నరేందర్, సీఈఓ జడ్పీ మరియు వీర బుచ్చయ్య, పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతనంగా గ్రూప్ 1 ఉద్యోగి

**పెద్దపల్లి, సెప్టెంబర్ 30( సమయం న్యూస్). :** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి ముత్యాల రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు.

సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో సిద్దిపేట జిల్లా కొండపాక మండలం శిరసానగండ్ల గ్రామానికి చెందిన ఎం. రాజశేఖర్ 447.5 మార్కులు, 683 వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి జిల్లా ఉపాధి కల్పనాధికారి గా ఎంపిక అయ్యారు. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత మంగళవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లా ఉపాధి కల్పనాధికారి గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



# వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ ఆడే భారత తుది జట్టు ప్రకటన



ఆసియా కప్ 2025లో విజేతగా నిలిచిన టీమిండియా 4 రోజుల వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్ ఆడనుంది. సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌లో బరిలోకి దిగనుంది. అక్టోబర్ 2( గురువారం) దసరా రోజున అహ్మదాబాద్ వేదికగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఈ సిరీస్ కోసం 15 మంది సభ్యులతో కూడిన జట్టును భారత సెలెక్షన్ కమిటీ ప్రకటించింది. ఇంగ్లండ్ పర్యటనలో ఆడిన కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్, ఆకాష్ దీప్, రిషభ్ పంత్‌లపై వేటు పడింది. గాయాల కారణంగా రిషభ్ పంత్, ఆకాస్ దీప్ ఈ సిరీస్‌లకు దూరంగా కాగా.. పేలవ ప్రదర్శనతో కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్ చోటు కోల్పోయారు.భారత్-ఏ తరఫున అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆర్‌సీబీ బ్యాటర్ దేవదత్ పడిక్కల్, స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్, బ్యాకప్ వికెట్ కీపర్గా నారయణ్ జగదీషన్ ఈ టెస్ట్ టీమ్‌లో చోటు దక్కించుకున్నారు. ఇంగ్లండ్ గడ్డపై నిరాశపర్చిన సాయి సుదర్శన్ తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌కు స్వల్ప విరామం ప్రకటించడంతో శ్రేయస్ అయ్యర్ అవకాశాన్ని అందుకోలేకపోయాడు. గాయం కారణంగా సర్ఫరాజ్ ఖాన్ కూడా భారత జట్టులోకి రీఎంట్రీ ఇవ్వలేకపోయాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగే ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు కీలకం. ఈ క్రమంలోనే టీమిండియా కాంబినేషన్ ఎలా ఉండబోతుందనేది చర్చనీయాంశంగా మారింది. ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ బరిలోకి దిగనుండగా.. మూడో స్థానంలో సాయి సుదర్శన్ ఆడనున్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయనుండగా.. ఐదో స్థానంలో దేవదత్ పడిక్కల్, నితీష్ కుమార్ రెడ్డిలో ఒకరికి చోటు దక్కనుంది. బౌలింగ్ ఆప్షన్ కావాలనుకుంటే నితీష్‌కు చోటు దక్కుతుంది. లేదంటే దేవదత్ పడిక్కల్ బరిలోకి దిగుతాడు. వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్ బరిలోకి దిగనుండగా.. స్పిన్ ఆల్‌రౌండర్లుగా రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఆడనున్నారు. అయితే సుందర్‌కు లోకల్ బాయ్ అక్షర్ పటేల్ నుంచి పోటీ ఎదురవ్వనుంది. అహ్మదాబాద్ అతని హోమ్ గ్రౌండ్. ఈ కోణంలో ఆలోచిస్తే అతనికే అవకాశం దక్కుతుంది. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనుండగా.. పేసర్లుగా మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా బరిలోకి దిగుతారు. భారత పిచ్‌లు సహజంగానే స్పిన్‌కు అనుకూలిస్తాయి. కాబట్టి టీమిండియ ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లతో బరిలోకి దిగనుంది.

**వెస్టిండీస్‌తో తొలి టెస్ట్‌కు భారత తుది జట్టు(అంచనా)**

యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), దేవదత్ పడిక్కల్/నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్(కీపర్), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్/అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా

**వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపికైన భారత జట్టు**

యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), దేవదత్ పడిక్కల్, నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్(కీపర్), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్,అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, నారయణ్ జగదీషన్, ప్రసిధ్ కృష్ణ



## పాకిస్థాన్ ఆటగాళ్లు స్లెడ్జింగ్‌కు పాల్పడ్డారు

### తిలక్ వర్మ సంచలన వ్యాఖ్యలు

ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై యుద్ధం చేసి.. భారత జట్టుకు ట్రోఫీ అందించిన తెలంగాణ పోరడు.. క్రికెటర్ తిలక్ వర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆసియా కప్ ఫైన్ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లు స్లెడ్జింగ్‌కు పాల్పడ్డారని తెలిపారు. ఆట సమయంలో పాకిస్థాన్ ఆటగాళ్లు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని.. అయినా కూడా వాటిని పట్టించుకోకుండా తాను బ్యాట్‌తో సమాధానం చెప్పినట్లు తిలక్ వర్మ వివరించారు.ఆసియా కప్ ముగిసిన అనంతరం సోమవారం సాయంత్రం దుబాయి నుంచి హైదరాబాద్ వచ్చిన తిలక్ వర్మ మంగళవారం తన కోచింగ్ సెంటర్‌ను సందర్శించాడు. హైదరాబాద్‌లోని చందానగర్‌లో ఉన్న లేగాల స్పోర్ట్స్ అకాడమీకి చేరుకుని సందడి చేశారు. ఈ సందర్భంగా తన కోచ్ సలీమ్‌తో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ క్రమంలోనే అక్కడ శిక్షణ పొందుతున్న భావి క్రికెటర్లతో తిలక్ వర్మ మాట్లాడాడు. అనంతరం మీడియా సమావేశంలో క్రికెటర్ తిలక్ వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 'దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడా. భారత్‌ను గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకుని పాకిస్థాన్‌పై ఆడా. మ్యాచ్‌ను గెలిపించి తీరాలనే పట్టుదలతో ఆడా' అని తిలక్ వర్మ తెలిపాడు. విరాట్ కోహ్లీ నాకు ఎంతో స్ఫూర్తినిచ్చారని.. కోహ్లీతో తనను పోల్చడం గర్వంగా అనిపిస్తోందని ప్రకటించాడు. భారత జట్టులో అద్భుతమైన బౌలర్లు ఉన్నారని.. ఆసియాకప్ ఫైనల్‌లో గెలవడం ఆనందంగా ఉందని చెప్పాడు. తన కళ్ల ముందు దేశమే కనిపించిందని తెలిపాడు.'ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ గెలుపు కోసం కృషి చేశాం. అందరం సమష్టిగా కష్టపడ్డాం. చాలా ఒత్తిడిలోనే నేను బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతోనే ఆడాను' అని హైదరాబాద్ క్రికెటర్ తిలక్ వర్మ వివరించారు. పాకిస్థాన్ క్రికెటర్లు మ్యాచ్ సందర్భంగా స్లెడ్జింగ్‌కు పాల్పడ్డా కూడా.. ఉద్రేకానికి.. కోపానికి గురికాకుండా వారికి బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చినట్లు తిలక్ వర్మ వెల్లడించారు.

## రౌఫ్ చెత్త బౌలింగ్ కారణంగానే టీమిండియా విజయం

### టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్



పాకిస్థాన్ పేసర్ హరిస్ రౌఫ్‌పై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సెటైర్లు పేల్చాడు. తిలక్ వర్మ, భారత జట్టు అద్భుత ప్రదర్శన కంటే హరిస్ రౌఫ్ చెత్త బౌలింగ్ కారణంగానే టీమిండియా విజయం సాధించిందని విమర్శలు గుప్పించాడు. ఇందుకు హరిస్ రౌఫ్‌కు అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా కృతజ్ఞతలు కూడా చెప్పాడు.ఈ మ్యాచ్‌లో 3.4 ఓవర్లు వేసిన హరిస్ రౌఫ్ 50 పరుగులు సమర్పించుకున్నాడు. మిగతా బౌలర్లంతా కలిసి 100 పరుగులిస్తే అతనొక్కడే 50 పరుగులు ఇచ్చుకోవడం పాకిస్థాన్ విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ మ్యాచ్‌పై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. తిలక్ వర్మతో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్‌లపై ప్రశంసల జల్లు కురిపించాడు. 'తిలక్ వర్మ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. కఠిన సమయంలో తీవ్ర ఒత్తిడిని తట్టుకొని అతను చక్కగా రాణించాడు.మేం చాలా తేలిగ్గా మ్యాచ్ గెలిచాం. ఇందుకు హరిస్ రౌఫ్‌కు థ్యాంక్స్ చెప్పాలి. తిలక్ వర్మ స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. స్వీప్ షాట్స్ బాగా ఆడాడు. బంతిని గాల్లోకి లేపకుండా నేల మీదుగానే కొట్టి పరుగులు రాబట్టాడు. పిచ్‌కు తగ్గట్లుగా చాలా తెలివిగా బ్యాటింగ్ చేశాడు. ముఖ్యంగా అతని షాట్ల ఎంపిక అద్భుతం. హరిస్ రౌఫ్ వేసిన ఆఖరి ఓవర్‌లో తిలక్ వర్మ కొట్టిన సిక్స్ అంత తేలిక కాదు. ఆ షాట్ ఆడటం చాలా కష్టం. స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. వారి వల్లే భారత్ ఈ మ్యాచ్‌పై పట్టు సాధించింది. ఫర్హాన్, ఫకార్ జమాన్ పాకిస్థాన్‌కు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. అయితే ఆ తర్వాతి బ్యాటర్లు దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయారు. పాకిస్థాన్, శ్రీలంక జట్లకు ఉన్న తేడా ఇదే. శ్రీలంక బ్యాటర్లు భారత స్పిన్నర్లను అద్భుతంగా ఎదుర్కొన్నారు. పాక్ బ్యాటర్లతో పోల్చితే వారి షాట్ల ఎంపిక కూడా బాగుంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

## గాయం నుంచి కోలుకోని పాండ్య

### ఆసీస్ పర్యటనకు అనుమానమే..!?

వచ్చే నెలలో టీమిండియా ఆస్ట్రేలియా పర్యటన ప్రారంభమవుతుంది. ఈ వైట్-బాల్ క్రికెట్ సిరీస్‌లో హార్దిక్ పాండ్యా భారత జట్టుకు కీలకమైన ఆస్తిగా ఉండేవాడు. అయితే, ఇప్పుడు అతను భారత జట్టు నుంచి తప్పుకుంటున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అతను లేకుండానే టీమిండియా ఆస్ట్రేలియాకు వెళ్లాల్సి ఉంటుంది. భారత ఆల్ రౌండర్ తన గాయం నుంచి కోలుకోలేదని, ఈ క్రమంలోనే 2025 ఆసియా కప్ ఫైనల్‌లో ఆడకుండా డగౌట్‌లో ఉన్న సంగతి తెలిసిందే.శ్రీలంకతో జరిగిన చివరి సూపర్ ఫోర్ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా గాయం గురించి వార్తలు వచ్చాయి. అతనికి ఎడమ క్వాడ్రిసెప్స్ గాయం, తొడ కండరాల గాయం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఆసియా కప్ సందర్భంగా వ్యాఖ్యాతగా పనిచేస్తున్న రవిశాస్త్రి పాండ్యా గాయం గురించి సమాచారం అందించాడు.వైట్-బాల్ సిరీస్ కోసం భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటన అక్టోబర్ 19న ప్రారంభమై నవంబర్ 8న ముగుస్తుంది. బీసీసీఐ వర్గాల సమాచారం ప్రకారం, పాండ్యా ప్రస్తుత గాయం కోలుకోవడానికి నాలుగు వారాల సమయం పట్టవచ్చు.అంటే, దీని అర్థం అతను మొదట్లో టీం ఇండియాతో పర్యటనకు వెళ్లకపోయినా, చివరికి కొన్ని టీ20 మ్యాచ్‌లకు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. అయితే, బీసీసీఐ వైద్య బృందం పరీక్ష తర్వాతే ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. అక్టోబర్ 19, అక్టోబర్ 23, అక్టోబర్ 25 తేదీల్లో జరిగే ఆస్ట్రేలియా పర్యటనలో భారత జట్టు మొదట వన్డే సిరీస్ ఆడనుంది. మూడు వన్డేల తర్వాత, ఐదు మ్యాచ్‌ల టీ20ఐ సిరీస్ అక్టోబర్ 29న ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌లు నవంబర్ 8 వరకు జరుగుతాయి. అక్టోబర్ 29న జరిగే మొదటి టీ20 తర్వాత, భారత్, ఆస్ట్రేలియా మధ్య అక్టోబర్ 31న రెండో టీ20, నవంబర్ 2న మూడో టీ20, నవంబర్ 6న నాలుగో టీ20, నవంబర్ 8న ఐదో టీ20 జరుగుతాయి. వన్డే మ్యాచ్‌లు పెర్త్, అడిలైడ్, సిడ్నీలలో జరుగుతాయి. టీ20ఐ మ్యాచ్‌లు కాన్‌బెర్రా, మెల్‌బోర్న్, హెబార్ట్, గోల్డ్, బ్రిస్బేన్‌లలో జరుగుతాయి.






## అమ్మకానికి ఆర్సీబీ ఫ్రాంచైజీ?

ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ ఒకటి. ఆర్సీబీ జట్టుకు కోట్లలో అభిమానులు ఉన్నారు. ఐపీఎల్?లో సుదీర్ఘ నిరీక్షణకు తెర దించతూ, ఆ ఏడాదే ఆర్సీబీ టోర్నీలో ఛాంపియన్?గా నిలిచింది. యంగ్ కెప్టెన్ రజత్ పాటిదార్ నాయకత్వంలో ట్రోఫీని ముద్దాడింది.అయితే గెలుపు సంబరం ఆర్సీబీకి ఎన్నో రోజులో నిలువలేదు. జూన్ 4 విక్టరీ సెలబ్రేషన్స్? సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగి 11 మంది మృతిచెందారు. ఇది క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. దీంతో ఇది వివాదస్పదమైంది. ఈ నేపథ్యంలో తాజాగా ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లతిత్ కుమార్ మోదీ ట్వీట్ సంచనలం సృష్టిస్తోంది. ఆర్సీబీ జట్టు అమ్మకానికి ఉందని అర్థం వచ్చేలా ఆయన ట్వీట్ చేశారు.'ఐపీఎల్ ఫ్రాంచైజీల్లో ఒకటైన ఆర్సీబీని అమ్ముతున్నారని గతంలోనే ఎన్నో వార్తలు వచ్చాయి. కానీ వాటిని మేనేజ్?మెంట్ కొట్టిపారేసింది. కానీ ఇప్పుడు జట్టను విక్రయించాలని మేనేజ్?మెంట్ డిసైడ్ అయి-ıపోయింది. దానికి కావాల్సిన డాక్యుమెంట్ల ప్రక్రియ కూడా పూర్తి అయ్యింది. గతసీజన్?లో ఛాంపియన్?గా నిలవడం, భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండడం ఇలా అన్ని విభాగాల్లో ఆర్సీబీ చాలా బలంగా ఉంది. అందుకే గ్లోబల్ లెవెల్?లో పెట్టుబడులు పెట్టాలనుకునేవారికి ఇంతకంటే మంచి అవకాశం ఉండదు"ఎవరైతే ఈ ప్రాంచైజీ దక్కించుకుంటారో వారికి గుడ్ లక్. ఈ జట్టు వ్యాల్యువేషన్ రికార్డ్ స్థాయిలో ఉంటుందని పక్కా నమ్మకంగా ఉంది. ఐపీఎల్ టోర్నీ గ్లోబల్ లెవెల్?లో ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో దీని విలువే చెబుతుంది. ఇప్పుడు ఆర్సీబీ నిర్ణయించే ధర ఐపీఎల్?లో అన్ని జట్లకు ఒక కొత్త బెంచ్?మార్క్ క్రియేట్ చేస్తుంది. ఫ్రాంచైజీని దక్కించుకోవడంలో సిటిబ్యాంక్ ఆసక్తి చూపిస్తుందని నేను అనుకుంటున్నాను. అందరికి గుడ్ లక్' అని లతిత్ మోదీ సుదీర్ఘంగా రాసుకొచ్చారు.ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది నిజమా అని నెటిజన్లు, ఫ్యాన్స్ కన్?ఫ్యూజన్?లో చిక్కుకుపోయింది. అయితే దీనిపై ఆర్సీబీ ఫ్రాంచైజీ నుంచి ఎలాంటి స్పందన కానీ, అధికారిక ప్రకటనగానీ రాలేదు. ఒకవేళ లతిత్ మోదీ పోస్ట్ నిజమైతే వచ్చే సీజన్?లోపు ఆర్సీబీ ఓనర్లు మారడం పక్కా! చూడాలి మరి.కాగా, ఆర్సీబీ ప్రస్తుత విలువ భారీగానే ఉంటుంది. ఐపీఎల్?లో అత్యంత విలువైన ఫ్రాంచైజీల్లో ఆర్సీబీ ఒకటి. 2025 సీజన్?లో ఛాంపియన్?గా నిలవడంతో విలువ మరింత పెరిగింది. ఈ ఏడాది జులై నాటికి ఆర్సీబీ ఫ్రాంచైజీ విలువ సుమారు రూ. 2300 కోట్లు ఉంటుందని తెలుస్తోంది. అంతకుముందు రూ.1946 కోట్లు ఉండేదని జాతీయ మీడియా తమ కథనాల్లో వెల్లడించింది.



## వైభవ్ సూర్యవంశీ బీభత్సమైన ప్రదర్శన

వైభవ్ సూర్యవంశీ స్ట్రాంగ్ ఎటాక్ తర్వాత ఆస్ట్రేలియా మళ్ళీ కన్నీళ్లు పెట్టుకుంటుంది. సరిగ్గా ఒక సంవత్సరం తర్వాత, ఒక భారీ అవకాశం వచ్చింది. అదే జట్టు, అదే ఫార్మాట్, అదే తేదీ. కాబట్టి, అక్టోబర్ 1, 2024న చేసినట్లుగానే వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన సెంచరీ సాధిస్తాడా? అతను మరోసారి కొత్త ప్రపంచ రికార్డును సృష్టిస్తాడా? ఏడాది క్రితం చెన్నైలో ఆస్ట్రేలియాతో జరిగిన మల్టీ-డే మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ బ్రిస్బేన్‌లో కూడా మెరుస్తాడా? లేదా అనేది చూడాలి. ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి, ముందుగా, వైభవ్ సూర్యవంశీ ఒక సంవత్సరం క్రితం అక్టోబర్ 1, 2024న ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపై ఏమి చేశాడో తెలుసుకుందాం. ఆ మ్యాచ్ వైభవ్ సూర్యవంశీకి చాలా ప్రత్యేకమైనది. ఎందుకంటే, ఇది అండర్-19 మల్టీ-డే ఫార్మాట్‌లో అతని అరంగేట్రం. కానీ, వైభవ్ తన అరంగేట్రంలో భారీ ప్రభావాన్ని చూపించి ఆశ్చర్యపరిచాడు. చెన్నై మైదానంలో ఆస్ట్రేలియన్ బౌలర్లను ఓడించి, అతను కేవలం 58 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సర్లతో మొత్తం 18 సిక్సర్లు, ఫోర్లతో అద్భుతమైన సెంచరీని సాధించాడు. అక్టోబర్ 1, 2024న ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ 62 బంతుల్లో 104 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌తో అతను ప్రపంచ రికార్డును కూడా సృష్టించాడు. అంతర్జాతీయ యూత్ టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీ చేసిన ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు.ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, వైభవ్ సూర్యవంశీ ఒక సంవత్సరం తర్వాత, అక్టోబర్ 1, 2025న ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగే యూత్ టెస్ట్ మ్యాచ్‌లో ఏమి చేస్తాడు? అతను ఏ రికార్డును సృష్టిస్తాడు? ఒకే తేడా ఏమిటంటే, ఈసారి ఆస్ట్రేలియాపై గడ్డపై ఆడనున్నాడు. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 3 వరకు బ్రిస్బేన్‌లో భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా అండర్-19 జట్ల మధ్య మొట్టమొదటి మల్టీ-డే మ్యాచ్ జరుగుతోంది. మ్యాచ్ మొదటి రోజున, ఆస్ట్రేలియా ముందుగా బ్యాటింగ్ చేసి 243 పరుగులు చేసింది. దీంతో, మొదటి రోజు ఆట ముగిసింది. ఇప్పుడు, అక్టోబర్ 1, 2025న, భారత అండర్-19 జట్టు తమ మొదటి ఇన్నింగ్స్ కోసం మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు, అందరి దృష్టి వైభవ్ సూర్యవంశీపై ఉంటుంది.

01-10-25 Samayam_Layout 1 10/1/2025 5:04 AM Page 12





# హాలీవుడ్ ప్రమాణాలకు తగ్గట్లుగా ఓజీ

## సినిమా చూసాక చిరు రివ్యూ

పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' సినిమాను మెగా కుటుంబమంతా కలిసి వీక్షించింది. సినిమా చూసిన అనంతరం అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ సినిమాపై పూర్తి రివ్యూ ఇచ్చారు. తన అభిమానులకు కావాల్సిన వినోదాల విందును పవన్ ఈ సినిమాతో ఇచ్చారని తెలిపారు. కుటుంబంతో పాటు, ఓజీ మూవీ యూనిట్‌తో కలిసి థియేటర్‌లో దిగిన ఫొటోలను చిరంజీవి పంచుకున్నారు. నా కుటుంబంతో కలిసి ఓజీ చూశాను. చిత్రంలోని ప్రతి అంశాన్ని పూర్తిగా ఆస్వాదించాను. హాలీవుడ్ ప్రమాణాలకు తగినట్లు ఈ సినిమాను అద్భుతంగా నిర్మించారు. అండర్ వరల్డ్ గ్యాంగ్‌స్టర్ చిత్రమిది. భావోద్వేగాలకు లోటులేకుండా రూపొందించారు. ప్రారంభ సన్నివేశం నుంచి లకైమాక్స్ వరకూ ప్రతి సన్నివేశాన్ని దర్శకుడు సుజీత్ అసాధారణరీతిలో రూపొందించాడు. పవన్ కల్యాణ్‌ను తెరపై ఇలా చూడడం చాలా గర్వంగా అనిపించింది. తన ప్రత్యేక ఆకర్షణతో సినిమాను నిలబెట్టాడు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తోన్న అభిమానులకు 'ఓజీ'తో సరైన విందు ఇచ్చాడు. తమన్ ఈ చిత్రానికి ఆత్మతో సమానం. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. చిత్రబృందానికి నా అభినందనలని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక ఈ సినిమా విడుదలైన నాడు కూడా చిరంజీవి పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. పవన్ కల్యాణ్‌ను అందరూ 'ఓజాస్ గంభీర'గా సెలబ్రేట్ చేసుకుంటుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమన్ సంగీతం అద్భుతంగా ఉందని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



# సన్నీ సంస్కారీకి తులసికి కాంతారా పోటీ కాదు

## ఈ రెండి భిన్నమైన చిత్రాలు: జాన్వీ కపూర్

ఈ దసరాకు ప్రేక్షకులను అలరించేందుకు ఇండస్ట్రీ సిద్ధమైంది. అక్టోబర్ 2న రిషబ్ శెట్టి 'కాంతార చాప్టర్ 1' , 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' రెండూ విడుదల కానున్నాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద పోటీ నెలకొననుంది.'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'లో ప్రధానపాత్రలో నటించిన జాన్వీ కపూర్, టీమ్ సభ్యులు వివరణ ఇచ్చారు. ఈ పోటీ గురించి జాన్వీ మాట్లాడుతూ.. ఈ రెండు భిన్నమైన కథాంశాలతో తెరకెక్కాయి. ఈరెండింటి మధ్య పోటీని చూడడమంటే.. ఓపెన్‌హైమర్, బార్బీలను పోల్చడమే. 'కాంతార' భారీ బ్జడెట్‌లో రూపొందింది. మా చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఇవి ఒకే తరహా చిత్రాలు కాదు.. వీటి మధ్య ఎలాంటి పోటీ ఉండదని అన్నారు. ఇక వరుణ్ ధావన్ కూడా ఈ విషయం గురించి ప్రస్తావించారు. ఇప్పటికే మా సినిమాను చాలాసార్లు వాయిదా వేశాం. టీమ్ అందరం దీని కోసం కష్టపడ్డాం. కనీసం కొన్ని వారాల పాటు ఇది ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంటుందని మాకు నమ్మకం ఉంది. ఇప్పుడు కుదరకపోతే మేం దీన్ని దీపావళికి విడుదల చేయాలి. ఆ సమయంలోనూ పెద్ద సినిమాలు ఉంటాయి. అందుకే గాంధీ జయంతి, దసరా సందర్భంగా విడుదల చేస్తున్నాం. ఈ విడుదల తేదీ విషయంలో నటీనటుల ప్రమేయం ఏమీ ఉండదు. ఇది నిర్మాణ సంస్థ తీసుకున్న నిర్ణయం. గతంలో ఒకే తేదీకి రెండు సినిమాలు విడుదలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలానే ఈ రెండూ కూడా ఆదరణ సొంతం చేసుకుంటాయని అన్నారు. జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ ప్రధానపాత్రల్‌ల్లో నటించిన ఈ చిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించారు. ఓ యువ జోడీ ప్రేమ ప్రయాణం నేపథ్యంలో ఇది రూపొందింది.



# దీపిక పదుకొనేను వెంటాడుతున్న 8 గంటలు!

భారతదేశంలో బిగ్గెస్ట్ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన అవకాశం కోసం ఎదురు చూడని కథానాయిక లేదు. అలాంటి అగ్ర కథానాయకుడితో బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటించే అవకాశాలు వచ్చినా దీపిక పదుకొనే వాటిని తన అవివేకంతో కాలదన్నుకుందని విమర్శలొస్తున్నాయి. ఎనిమిది గంటల పనిదినం కుదరదు.. బిడ్డ తల్లికి 6 గంటలు మాత్రమే అనుకూలం! అని కండీషన్ పెట్టడంతో ప్రభాస్ తో స్పిరిట్, కల్కి 2898 ఏడి సినిమాల నుంచి అవకాశాల్ని కోల్పోయింది. రెండు పెద్ద సినిమాల నుంచి తొలగించగానే దీపిక పదుకొనే గురించి అన్ని సినీపరిశ్రమల్లో విస్తృతంగా చర్చ సాగింది.

ఇప్పుడు ఈ ఎఫెక్ట్ హిందీ చిత్రసీమలోను పని చేస్తోందని గుసగుస వినిపిస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ అగ్ర దర్శకురాలు, ప్రముఖ కొరియోగ్రాఫర్ ఫరాఖాన్ తో దీపిక పదుకొనేకు చెడిందని గుసగుస వినిపిస్తోంది. దీపికా పదుకొనే, ఫరా ఖాన్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో చేయడంతో బాలీవుడ్ లో పెద్ద చర్చగా మారింది. ఫరా దర్శకత్వం వహించిన ఓం శాంతి ఓం చిత్రంతో దీపిక పరిచయమైంది. ఆ తర్వాత హ్యాపీ న్యూ ఇయర్ సహా పలు చిత్రాలకు ఈ ఇద్దరూ కలిసి పని చేసారు. సంవత్సరాలుగా ఇద్దరి మధ్యా మంచి సంబంధాలున్నాయి. కానీ ఇప్పుడు ఎనిమిది గంటల పనిదినం ఆ ఇద్దరి మధ్యా చిచ్చు పెట్టిందని గుసగుస వినిపిస్తోంది. ముఖ్యంగా దీపిక 8 గంటల పనిదిన డిమాండ్లపై ఫరా ఇటీవల చేసిన కామెంట్ తర్వాత ఇద్దరి మధ్యా చెడిందని ఊహాగానాలు సాగుతున్నాయి. ఇన్‌స్టాగ్రామ్ అన్‌ఫాలో వెనుక ఉన్న అసలైన కారణమేమిటో ఇప్పుడు అభిమానులు ఆరాలు తీస్తున్నారు. ఆసక్తికరంగా ఫరా ఖాన్ ఇప్పుడు రణ్‌వీర్ సింగ్‌ను అన్‌ఫాలో చేసింది. అయితే రణ్ వీర్ మాత్రం ఫరాను అనుసరిస్తూనే ఉన్నారు.

ఫరా ఇటీవల ఒక వ్లాగ్‌లో రాధికా మదన్‌తో మాట్లాడుతూ.. ఎనిమిది గంటల పనిదినం ప్రస్థావన తెచ్చారు. %--%నీకు 8 గంటల షిఫ్ట్ లేదు, నేను ఊహిస్తున్నాను?%--% అని ఫరా రాధికనుద్దేశించి వ్యాఖ్యానించింది. రాధిక మాట్లాడుతూ %--%56 గంటలు నాన్ స్టాప్ లేదా 48 గంటలు నాన్-స్టాప్ గా పని చేస్తున్నాను%--% అని బదులిచ్చింది, దానికి ఫరా తాను 8 గంటల పని షిఫ్ట్‌కు మద్దతు ఇవ్వనని సరదాగా వ్యాఖ్యానించింది. దానికి ప్రతిస్పందనగా బంగారం ఇలా తయారవుతుంది! అని రాధిక చమత్కరించింది.



# బెట్టింగ్ యాప్‌ల కేసు

## ఈడీ విచారణకు ఊర్వశి రౌతేలా హాజరు

సినీనటి ఊర్వశి రౌతేలా ఈడీ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విచారణకు హాజరుకావాలని ఈనెల 15న ఆమెకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనేపథ్యంలో ఆమె మంగళవారం దిల్లీలోని దర్యాప్తు సంస్థ కార్యాలయానికి వెళ్లారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం, వాటితో ఆమెకు ఉన్న సంబంధం, తీసుకున్న పేమెంట్స్ తదితర అంశాల గురించి అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ సినీ ప్రముఖులను, క్రికెటర్లను విచారించిన సంగతి తెలిసిందే. మంచు లక్ష్మి, సురేశ్ రైనా, రానా, సోనూసూద్ ఇటీవల ఈ కేసులో విచారణకు హాజరయ్యారు.



# ది రాజాసాబ్ పై పెరుగుతున్న అంచనాలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ది రాజాసాబ్ రోజురోజుకూ అంచనాలు పెంచేస్తోంది. ఈ సినిమా రిలీజ్ డేట్ ను ముందు డిసెంబర్ 5 అనుకున్నారు. కానీ ఆ డేట్ నుంచి వాయిదా వేశారు. జనవరి 9న రిలీజ్ చేస్తామని ఆ మధ్య ఓ ఈవెంట్ లో నిర్మాత విశ్వప్రసాద్ ప్రకటించారు. తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ లో కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. ట్రైలర్ లో రెండు పాత్రలు కనిపించాయి. యంగ్ ఏజ్ ప్రభాస్ లుక్ అదిరిపోయింది. కాగా ఓల్డేజ్ పాత్ర వైబ్ మామూలుగా లేదు. నేను రాక్షసున్ని అంటూ చివర్లో చెప్పిన డైలాగ్ ఆ పాత్రను ఎలివేట్ చేస్తోంది. టీజర్ వచ్చినప్పుడు ఓల్డేజ్ పాత్ర గురించి ఏం చూపించలేదు. కేవలం సంజయ్ దత్ పాత్రను విలన్ గా చూపించే ప్రయత్నం చేశారు. అయితే ట్రైలర్ లో ప్రభాస్ ఓల్డేజ్ పాత్రను హైలెట్ చేశారు. దీంతో అసలు సంజయ్ దత్ కాకుండా ప్రభాస్ ఓల్డేజ్ పాత్రనే పవర్ ఫుల్ విలన్ గా కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి సంజయ్ దత్ పాత్ర కంటే ప్రభాస్ ఓల్డేజ్ పాత్రలోనే చాలా ట్విస్ట్ ఉంటుందని తెలుస్తోంది. ముందు నెగెటివ్ రోల్ లో కనిపించిన తర్వాత.. మంచోడిగా మారిపోయి సంజయ్ దత్ పాత్రను ఎలా అంతం చేస్తాడనేది ఇందులో చూపించబోతున్నట్టు సమాచారం. మరి సినిమా రిలీజ్ అయ్యాక దానిపై క్లారిటీ వస్తుంది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**